మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక : 139
పేజీలు : 3
బుధవారం
17.12.2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జుస్ట్ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికే ప్రాధాన్యత, కొత్త వారికి అవకాశం కలదు.
వివరాలకు కొసం: 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసేజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
టీ-మీడియా
సామాజికం... ప్రజల పక్షం...
epaper.www.tmedia.net.in

## కేంద్రీయ, నవోదయ విద్యాలయాలను
# మంజూరు చేయండి

- కేంద్రమంత్రులతో భేటీ

### కేంద్రానికి రేవంత్ విజ్ఞప్తి





**టి మీడియా, డిసెంబర్ 16 , ఢిల్లీ బ్యూరో :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్?తో ఆయన భేటీ అయ్యారు. తెలంగాణ విజన్ డాక్యుమెంట్?ను నిర్మలా సీతారామన్?కు ముఖ్యమంత్రి అందజేశారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లకు పెట్టే ఖర్చును ఎస్ఆర్బీఎం పరిధి నుంచి తొలగించాలని రేవంత్ కోరారు. అనంతరం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్?తో సీఎం సమావేశమయ్యారు. 4 లక్షల మందికి మెరుగైన విద్య అందుతుంది : తెలంగాణలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు సహకరించాలని రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిశారు. ఈ భేటీలో తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌ను కేంద్ర మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణలో 105 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. ఈ స్కూల్స్‌తో ప్రత్యక్షంగా, పరోక్షంగా 4 లక్షల మంది విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని నిర్మలా సీతారామన్‌కు రేవంత్ తెలిపారు. ఈ స్కూల్స్ నిర్మాణం, ఇతర విద్యా సంస్థల ఏర్పాటుకు 30 వేల కోట్ల రూపాయల వ్యయమవుతుందని వివరించారు. ఈ స్కూల్స్ కోసం తీసుకునే రుణాలను ఎస్ఆర్బీఎం నుంచి మినహాయించాలని కేంద్ర ఆర్థికమంత్రిని కోరారు. సానకూలంగా స్పందించిన ధర్మేంద్ర ప్రదాన్ : తర్వాత కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసిన రేవంత్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. హైదరాబాద్?కు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ మంజూరు చేయాలని కోరారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన 200 ఎకరాల భూమిని ఇప్పటికే గుర్తించినట్లు కేంద్ర మంత్రికి తెలిపారు. వెంటనే తరగతులు ప్రారంభించడానికి ట్రాన్సిట్ క్యాంపస్ కూడా సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి కేంద్రమంత్రికి వివరించారు. ఐఐఎం ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేస్తే అవసరమైన వసతులు కల్పిస్తామని తెలిపారు. తెలంగాణలో పెరిగిన జిల్లాల సంఖ్యకు

మిగతా 4లో..

## నేషనల్ హెరాల్డ్ కేసు
# సోనియా, రాహుల్‌కు ఊరట

### ఛార్జిషీట్ స్వీకరణకు నిరాకరించిన ఢిల్లీ కోర్టు



**టి మీడియా, డిసెంబర్ 16 , ఢిల్లీ బ్యూరో :** నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు ఊరట లభించింది. ఈ కేసులో వారిద్దరిపై ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకునేందుకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది. మనీలాండరింగ్ యాక్ట్ కింద ఈడీ దాఖలు చేసిన ఫిర్యాదును కొనసాగించలేమని కోర్టు పేర్కొంది. ప్రైవేటు వ్యక్తి చేసిన ఫిర్యాదు ఆధారంగా ఈడీ ఈ కేసులో దర్యాప్తు జరిపి ఛార్జిషీట్‌ను దాఖలు చేసినట్లు ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే వెల్లడించారు. చట్టప్రకారం దీనిని పరిగణనలోకి తీసుకోవడం కుదరదని స్పష్టం చేశారు. ఈ కేసులో ఇప్పటికే ఢిల్లీ ఆర్థిక నేరాల విభాగం ఎఫ్?ఐఆర్ నమోదు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. అలాంటప్పుడు ఈడీ ఛార్జిషీట్ ఆధారంగా తీర్పు ఇవ్వడం తొందరపాటు చర్యే అవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే ఈ కేసులో ఈడీ దర్యాప్తును కొనసాగించొచ్చని రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశాలు ఇచ్చింది.

**స్పందించిన కాంగ్రెస్**

మరోవైపు దీనిపై స్పందిస్తూ మోదీ ప్రభుత్వం అక్రమం పూర్తిగా బయటపడిందని కాంగ్రెస్ విమర్శించింది. ఈ కేసులో సోనియా, రాహుల్?పై ఈడీ చేపట్టిన చర్యలు పూర్తిగా చట్టవిరుద్ధం, దురుద్దేశమని కోర్టు గుర్తించినట్లు కాంగ్రెస్ ప్రతినిధి సుప్రియా శ్రీనేట్ ఓ ప్రకటనలో తెలిపారు. 'మోదీ ప్రభుత్వ దురుద్దేశం పూర్తిగా బయటపడింది. ఈడీ కేసు అధికార పరిధికి చెందదని కోర్టు తీర్పు ఇచ్చింది. దీనికి ఎఫ్?ఐఆర్? లేదు. అది లేకుండా ఎటువంటి కేసు లేదు. ప్రధాన ప్రతిపక్ష పార్టీపై గత దశాబ్దంలో మోదీ ప్రభుత్వం చేసిన ఈ రాజకీయ ప్రేరేపిత కుట్ర భారత ప్రజల ముందు బహిర్గతమైంది. బీజేపీ ప్రచారంలో భాగమైన అన్ని నిరాధారమైన ఆరోపణలు. కాంగ్రెస్ నాయకత్వం ప్రతి భారతీయుడి హక్కుల కోసం పోరాడటానికి కట్టుబడి ఉంది. మేం నిజం కోసం పోరాడుతున్నాం. అందుకే ఎప్పటికీ బెదిరించలేం' అని సుప్రియా పేర్కొన్నారు.

### ఏంటీ కేసు

1938లో జవహర్‌లాల్ నెహ్రూ స్థాపించిన చారిత్రక వార్తాపత్రిక నేషనల్ హెరాల్డ్. ఈ పత్రికలో అవకతవకలు జరిగాయంటూ 2012లో బీజేపీ నేత సుబ్రమణియన్ స్వామి పటిషన్?ను దాఖలు చేశారు. ఆ తర్వాత ఈ నేషనల్ హెరాల్డ్ పత్రిక, అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (%ూజీ%) సంస్థలో మనీ లాండరింగ్ జరిగినట్లు ఈడీ గుర్తించింది. కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి సంబంధించిన యంగ్ ఇండియన్

మిగతా 3లో..

# దావోస్‌కు రేవంత్, చంద్రబాబు

### సహా ఐదుగురు సీఎంలు

### - ముగ్గురు కేంద్రమంత్రులు




**టి మీడియా, డిసెంబర్ 16 , స్విట్జర్లాండ్ :** స్విట్జర్లాండ్‌లోని దావోస్ నగరం వేదికగా 2026 జనవరి 18 నుంచి 24 వరకు జరగనున్న ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) వార్షిక సదస్సులో భారత్ నుంచి 8 మంది ప్రముఖులు హాజరుకానున్నారు. ఈ జాబితాలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు, అసోం సీఎం హిమంత బిస్వశర్మ, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్?, సీనియర్ కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, శివరాజ్ చౌహాన్, ప్రహ్లాద్ జోషి ఉన్నారు. వీరితో పాటు గుజరాత్ డిప్యూటీ సీఎం హర్ష రమేశ్ భాయ్ సంఘావీ, ఉత్తరప్రదేశ్ సర్కారుకు చెందిన ఉన్నత స్థాయి బృందం, భారత ప్రభుత్వ పరిశ్రమల ప్రోత్సాహక విభాగం కార్యదర్శి అమర్‌దీప్ సింగ్ భాటియా, అలయన్స్ ఫర్ గ్లోబల్ గుడ్ : జెండర్ ఈక్విటీ అండ్ ఈక్వాలిటీ సంస్థ తరఫున మాజీ కేంద్రమంత్రి స్మృతి ఇరానీ సదస్సుకు హాజరుకానున్నారు. ఇంకా ఏయే రాష్ట్ర ప్రభుత్వాలు తమ బృందాలను దావోస్‌కు పంపుతాయనే దానిపై త్వరలోనే మరింత క్లారిటీ రానుంది. డబ్ల్యూఈఎఫ్ వార్షిక సదస్సులో దాదాపు 60 దేశాల ప్రభుత్వాధినేతలు పాల్గొనబోతున్నారు. రికార్డు స్థాయిలో 130 దేశాలకు చెందిన 3వేల మందికిపైగా ప్రపంచ నేతలు, కంపెనీల ప్రతినిధులు హాజరుకాబోతున్నారు.

**దావోస్ సదస్సుకు భారతీయ వ్యాపార దిగ్గజాలు**

భారత్‌లోని వివిధ కంపెనీలకు చెందిన 100 మందికిపైగా సీఈఓలు, అత్యంత కీలక హోదాల్లో ఉన్నవారు దావోస్ సదస్సులో పాల్గొననున్నారు. ఈ జాబితాలో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ, టాటా గ్రూప్ తరఫున ఎన్.చంద్రశేఖరన్, బజాజ్ గ్రూప్ తరఫున సంజీవ్ బజాజ్, యాక్సిస్ బ్యాంకు నుంచి అమితాబ్ చౌదరి, గోద్రెజ్ ఇండస్ట్రీస్ నుంచి నాదిర్ గోద్రెజ్, జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ నుంచి సజ్జన్ జిందాల్, భారతీ గ్రూప్ నుంచి సునీల్ భారతీ మిట్టల్, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకనీ, ఇన్ఫోసిస్ సీఈఓ సలీక్ ఎస్ పరేఖ్, విప్రో నుంచి రిషద్ ప్రేమ్‌జీ, ఎస్సార్ సీఈఓ ప్రశాంత్ రూయా, ఎస్‌బీఐ నుంచి చల్లా శ్రీనివాసులు సెట్టి, ఇండియన్ ఆయిల్ ఛైర్మన్ అర్విందర్ సింగ్ సాహ్నీ, గెయిల్ నుంచి సందీప్ కుమార్ గుప్తా ఉన్నారు. జుబిలంట్ భార్తియ గ్రూప్ నుంచి హరి ఎస్ భార్తియ, జెరోదా నుంచి నిఖిల్ కామత్, పేటీఎం నుంచి విజయ్ శేఖర్ శర్మ, రిన్యూ సీఈఓ సుమంత్ సిన్హా, ఎన్‌టీపీసీ నుంచి గుర్దీప్ సింగ్, ఆర్ఈసీ నుంచి జితేంద్ర శ్రీవాస్తవ కూడా హాజరవుతారు.

**అంతర్జాతీయ సంస్థల ప్రముఖులు సైతం**

పలు ముఖ్యమైన అంతర్జాతీయ సంస్థల ఉన్నతాధికారులు కూడా ఈ సదస్సులో పాల్గొననున్నారు. ఈ జాబితాలో ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ ఎస్ బంగా, అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జీవా, యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ ప్రెసిడెంట్ క్రిస్టిన్ లగార్డే, యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లీయెన్, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనోమ్ ఘెబ్రెయెసుస్, యునెస్కో డైరెక్టర్ జనరల్ ఖాలెద్ ఎల్ ఎనానీ, ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) డైరెక్టర్ జనరల్ ఎన్‌గోజీ ఒకోంజో ఇవీలా, లండన్ మేయర్ సాదిఖ్ ఖాన్ ఉన్నారు. జీ7, జీ20, బ్రిక్స్ కూటములలోని దేశాల ప్రభుత్వాధినేతలు లేదా అధికార ప్రతినిధులు కూడా ఈ సదస్సులో పాల్గొనే అవకాశం ఉంది. పాకిస్థాన్ నుంచి ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్, విదేశాంగ మంత్రి మహ్మద్ ఇషాక్ దర్,

మిగతా 4లో..

## మేడారం జాతరలో
# ఆళ్లగడ్డ కళా వైభవం



**టి మీడియా, డిసెంబర్ 16, నంద్యాల :** నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ శిల్పుల కళా నైపుణ్యం చూపరులను అబ్బురపరుస్తోంది. కళకు జీవం పోసి, శిలకు ప్రాణ ప్రతిష్ఠ చేస్తున్నారు. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం మహా జాతరలో వన దేవతలు కూర్చునే గద్దెల పునర్నిర్మాణ పనుల్లో ఆళ్లగడ్డ శిల్పులు నిమగ్నమయ్యారు. తెలంగాణ రాష్ట్రం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జాతర జరగనుంది. రెండేళ్లకోసారి జరిగే జాతర ఏర్పాట్లపై అక్కడ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. తాత్కాలిక పనులకు స్వస్తి పలికి శాశ్వత నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. 28న సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు, 29న సమ్మక్క తల్లి చిలకలగుట్ట (వనం) నుంచి గద్దెలపైకి చేరుకుంటారు. గద్దెలు, ఆలయ నిర్మాణానికి కావాల్సిన రాళ్ల (100 టన్నుల శాండ్ స్టోన్, తెల్ల గ్రానైట్)ను వైఎస్సార్ కడప జిల్లా రాయచోటి, జమ్మలమడుగు ప్రాంతాల నుంచి తీసుకొచ్చారు. ఒక్కోటి వంద టన్నులకుపైగా ఉంటుంది. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా చెక్కుతున్నారు. ఏకశిల శిల్పాన్ని ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటూ మేడారం తరలించే పనిలో పడ్డారు.

**రూ.251 కోట్లతో అభివృద్ధి**

చారిత్రక కట్టడాల మాదిరిగా రాతి గోడలతో ప్రాకారం పునర్నిర్మిస్తున్నారు. 46 పిల్లర్లతో 271 మీటర్ల ప్రాకారం నిర్మాణం జరుగుతోంది. వీటి మధ్య ఎనిమిది స్వాగత ద్వారాలు ఏర్పాటు చేస్తున్నారు. మూడు 40 అడుగులు, అయిదు 30 అడుగులతో ఉంటాయి. గద్దెల ప్రాంగణానికి ఎదురుగా కొంత దూరంలో 50 అడుగులతో ప్రధాన ద్వారం ఏర్పాటు చేయనున్నారు. వీటిపై ఆదివాసి సంస్కృతి, జీవనశైలి, వారి వంశానికి సంబంధించి విషయాలను చిత్రాల రూపంలో శిల్పులతో చెక్కించారు. ఆళ్లగడ్డ ప్రాంతం నుంచి సేకరించిన తెలుపు మార్బుల్‌ను రాయచోటికి తరలించి, అక్కడ ఆకృతులుగా మలిచి, ఇక్కడికి ట్రక్కుల్లో రప్పిస్తున్నారు. భారీ క్రేన్‌ల సహాయంతో వాటిని ఏర్పాటు చేస్తున్నారు. రెండేళ్లకోసారి ఘనంగా జరిగే మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు గడువు సమీపిస్తోంది. జనవరి 28–31వ తేదీల్లో జరిగే జాతరకు తెలంగాణతో పాటు పలు రాష్ట్రాల నుంచి భక్తులు లక్షల్లో తరలిరానున్నారు. ఈసారి ఏర్పాట్ల అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. శాశ్వత ప్రాతిపదికన పనులు

మిగతా 4లో..

# నేడు చివరి విడత పోలింగ్

### -182 మండలాల్లోని 3,752 పంచాయతీలు




**టి మీడియా, డిసెంబర్ 16 , హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్రంలోనేడుమూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్? జరగనుంది. ఇందుకు ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. బుధవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తుది విడత పోలింగ్? జరగనుంది. ఆఖరి దఫాలో 182 మండలాల్లోని 3,752 గ్రామ పంచాయతీల్లో పల్లె ఓటరు తన తీర్పును బ్యాలెట్? బాక్సుల్లో నిక్షిప్తం చేయనున్నారు. 28,406 వార్డులకు 75,283 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. మూడో విడతలో 4,157 గ్రామాలు, 36,434 వార్డులకు నోటిఫికేషన్? ఇవ్వగా 394 గ్రామాలు, 7,916 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. 3,752 గ్రామ పంచాయతీల్లో 12,640 మంది సర్పంచ్? అభ్యర్థులు పోటీ పడుతున్నారు. 11 గ్రామాలు, 112 వార్డులకు వివిధ కారణాల వల్ల ఎన్నికలు జరగడం లేదు. రెండు దశల ఎన్నికల అనుభవాలతో రాష్ట్ర ఎన్నికల సంఘం మూడో దశకు విస్తృత సన్నాహాలు చేస్తోంది. కౌంటింగ్? ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని అధికారులను ఆదేశించింది. చెల్లని ఓట్ల నిర్ధారణపై జాగ్రత్తలు తీసుకోవాలని నిర్దేశించింది. రీకౌంటింగ్ అవసరమైతే అందుకు అనుగుణంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించింది. ఇక ఈనెల 20న పంచాయతీ తొలి సమావేశం నిర్వహించి సర్పంచులు, వార్డు సభ్యులతో ప్రత్యేకాధికారులు ప్రమాణస్వీకారం చేయించాలని ఆదేశిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అనంతరం సర్పంచులకు బాధ్యతలు అప్పగించాలని పేర్కొంది.




### మూసీ నది పునరుజ్జీవం
## ముహూర్తం ఫిక్స్
-రుణం అందించేందుకు ఏడీబీ అంగీకారం

2లో..

# ఆస్ట్రేలియాలో కాల్పులు

### ముష్కరులలో భారతీయుడు



**టి మీడియా, డిసెంబర్ 16 , ఆస్ట్రేలియా:** సిడ్నీలోని బోండి బీచ్‌లో జరిగిన సామూహిక కాల్పుల వెనుక ఉన్న ఇద్దరు ముష్కరులు ఉన్నారు. నవంబర్ 1న ఫిలిప్పీన్స్ ఎయిర్‌లైన్స్ విమానం %ూ=%212లో సిడ్నీ నుండి మనీలాకు, అక్కడి నుండి దావోకు ప్రయాణించారని ఫిలిప్పీన్స్ బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ మంగళవారం తెలిపింది. భారత జాతీయుడు, ఆస్ట్రేలియా నివాసి అయిన 50 ఏళ్ల సాజిద్ అక్రమ్ భారత పాస్‌పోర్ట్‌పై, అతని కుమారుడు నవీద్ అక్రమ్(24) ఆస్ట్రేలియా పాస్‌పోర్ట్‌పై ప్రయాణించి, ఇద్దరూ ఒకే విమానంలో వచ్చారని తెలిపారు. 15 మందిని పొట్టన పెట్టుకున్న దాడి జరగడానికి కొన్ని వారాల ముందు, వారు నవంబర్ 28వ తేదీన %ూ=%212 నంబర్ గల విమానంలో దావో నుండి మనీలా మీదుగా సిడ్నీకి తిరిగి బయలుదేరారు. డిసెంబర్ 14న జరిగిన ఈ దాడి గత దాదాపు 30 ఏళ్లలో ఆస్ట్రేలియాలో జరిగిన అత్యంత దారుణమైన సామూహిక కాల్పుల ఘటన, దీనిని యూదు సమాజాన్ని లక్ష్యంగా చేసుకున్న ఉగ్రవాద చర్యగా అధికారులు భావిస్తున్నారు. 2017లో ఇస్లామిక్ స్టేట్ ప్రేరేపిత మిలిటెంట్లు దక్షిణ నగరమైన మరావిలోని కొన్ని భాగాలను స్వాధీనం చేసుకున్నారు. సైన్యం జరిపిన ఐదు నెలల భూతల దాడులు, వైమానిక దాడుల మధ్య కూడా దానిని

మిగతా 4లో..

### డిసెంబర్ 18 నుంచి 22 వరకు

## రేషన్ షాపులలో బియ్యం

**-అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**టి మీడియా, డిసెంబర్ 16 ,ఖమ్మం:**డిసెంబర్ 18 నుంచి 22 వరకు రేషన్ షాపులలో బియ్యం లభ్యత ఉంటుందని, లబ్ధిదారులు బియ్యం పొందాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోర్టబిలిటీ బియ్యం సంబంధించి ఖమ్మం జిల్లాకు 446.282 మెట్రిక్ టన్నులు కేటాయించడం జరిగిందని, ఈ బియ్యాన్ని చౌక ధరల దుకాణాలకు సరఫరా చేసామని, రేషన్ లబ్ధిదారులు డిసెంబర్ 18 నుంచి డిసెంబర్ 22 వరకు వారికి సమీపంలో గల చౌక ధరల దుకాణాల (రేషన్ షాపుల) నుంచి పోర్టబులిటి ద్వారా బియ్యం పొందాలని అన్నారు. ఇట్టి విషయంలో లబ్ధిదారులు ఎటువంటి ఆందోళన చెందవద్దని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## బోదులబండవిజయం గర్వకారణం

**దయాకర్ రెడ్డి**

**టి మీడియా, డిసెంబర్ 16 ,ఖమ్మం :** నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన కట్టెకోల నాగార్జున మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి నాగార్జునను శాలువాతో సత్కరించి హృదయపూర్వకంగా అభినందించారు.ఇప్పటివరకు జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అత్యధికంగా 1505 ఓట్ల మెజారిటీ సాధించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో నాగార్జున నిరూపించారని దయాకర్ రెడ్డి ప్రశంసించారు. ఈ ఘన విజయం పాలేరు నియోజకవర్గానికి, ముఖ్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి గర్వకారణమని తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజాసేవలో నాగార్జున ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కొడాలి గోవింద్ రావు, మీసా నాగేశ్వరరావు, మీసా ముత్తయ్య, పొట్టపింజర రవి, ఎస్.కె. ఖాజామియా, అహ్మద్, అనంతు కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

## గన్ కాల్పుల కలకలం.. లారీ డ్రైవర్ హత్య

**టి మీడియా, డిసెంబర్ 16 ,ఇందల్వాయి** :నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం దేవి తాండ సమీపంలోని జాతీయ రహదారి%-%44పై దుండగుల కాల్పుల్లో లారీ డ్రైవర్ మృతి చెందాడు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన సల్మాన్ పెట్రోల్ బంక్ వద్ద లారీ నిలిపి ఉంచిన సమయంలో, మరో లారీలో వచ్చిన ముగ్గురు దుండగులు పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో గన్‌తో కాల్చారు. తీవ్ర గాయాల పాలైన సల్మాన్ అక్కడికక్కడే మృతి చెందాడు.కాల్పుల అనంతరం దుండగులు అదే లారీలో చంద్రయాన్‌పల్లి వరకు వెళ్లి ఓ దాబా వద్ద వాహనాన్ని వదిలేసి అడవిలోకి పరారయ్యారు. ఈ ఘటనతో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.



## దేవరకద్రలో కాంగ్రెస్ ప్రభంజనం.

**టీ మీడియా ,డిసెంబర్ 16, చిన్నచింతకుంట** :రాష్ట్రంలో మరోసారి రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే - ప్రస్తుత గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలే దానికి నిదర్శనం. నూతనంగా గెలిచిన కాంగ్రెస్ సర్పంచ్ లకు, ఉప సర్పంచ్ లకు, వార్డ్ మెంబర్స్ కు శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి



గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి, రెండో విడత ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్స్ లు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు.తదనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ రెండు విడతల్లో జరిగిన ఎన్నికల్లో 80% శాతం సర్పంచ్ లను గెలిపించి కాంగ్రెస్ పార్టీకి అద్భుతమైన విజయాన్ని అందించిన నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఎన్నికల ఫలితాలే రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో పునరావృతం అవుతాయని, రాష్ట్రంలో మరోసారి రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.దేవరకద్ర నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని అన్నారు. మూడో విడత ఎన్నికలు జరుగుతున్న భూత్పూర్, మూసాపేట్, అడ్డాకుల మండలాలలో సైతం కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున సర్పంచులను గెలుచుకుంటుందని తెలియజేశారు.నూతనంగా ఎన్నికైన సర్పంచులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, కష్టపడి పని చేసి ప్రజల మన్ననలు పొందాలని కోరారు.

## మంత్రి ని కలిసిన సర్పంచ్ చంద్రు నాయక్

**టీ మీడియా ,డిసెంబర్ 16, టేక్మాల్ ప్రతినిధి :**మెదక్ జిల్లా టేక్మల్ మండల పరిధిలోని అస్సాం మహ్మద్పల్లి గ్రామ పంచాయతీ గా గ్రామస్తులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, మంత్రి దామోదర్ రాజనర్సింహ నన్ను అభినందించి శాలువా కప్పి సన్మానించారు, నేను ఎప్పటికీ కాంగ్రెస్ అభిమానిని మంత్రి ఆధ్వర్యంలో నడుస్తానని మంత్రి ఆధ్వర్యంలో పనులు చేయిస్తానని గ్రామ ప్రజలకు నన్ను సర్పంచ్ గా ఎన్నుకున్నందుకు గ్రామానికి రుణపడి ఉంటానని సర్పంచ్ చంద్ర నాయక్ తెలిపారు,



ఎవరు ఏమనుకున్నా కానీ నాకు సంబంధం లేదు కానీ కూడా పాల్గొన్నారు నేను కాంగ్రెస్కే కట్టుబడి ఉంటానని సర్పంచ్ చందు నాయక్ తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, గ్రామస్తులు కూడా పాల్గొన్నారు

## గూగుల్ మ్యాప్ ని నమ్ముకొని పుష్కర ఘాట్ లోకి లారీ

**టీ మీడియా ,డిసెంబర్ 16 ,ఆత్మకూరు** :గద్వాల మార్గం అనుకుని జూరాల గ్రామం పుష్కర ఘాటులోకి లారీ తోలిన డ్రైవర్. అదృష్టవశాత్తు తప్పిన ప్రమాదం కోలుకున్న డ్రైవర్ హమ్మయ్య అంటూ ఊపిరి పీల్చుకున్న లారీ డ్రైవర్. ఆత్మకూరు నుండి గద్వాలకు వెళుతున్న లారి రోడ్డు మార్గం అర్థం కాకపోవడంతో జూరాల గ్రామం పుష్కర గాటువైపు గద్వాలకు రోడ్డు మార్గం ఉందనుకొని తిన్నగా జూరాల గ్రామం వైపు లారీ నడిపాడు. లారీ పుష్కర ఘాటులోకి వెళ్ళి నదికి కాస్త దూరంలో వెళ్ళి లారీని ఆపాడు. విషయం గ్రామ ప్రజలకు తెలియడంతో లారీని చూసేందుకు ప్రజలు క్యూ కట్టారు.ఏది ఏమైనా ఆత్మకూరు పట్టణంలో గద్వాల, జూరాల ప్రాజెక్ట్, రోడ్డువైపు దారి అంటూ సూచిక బోర్డు పెట్టాలని ప్రజలు అంటున్నాం



## పాఠశాలల్లో వసతులపై రాష్ట్ర టీం పరిశీలన

**టి మీడియా డిసెంబర్ 16 నెల్లికుదురు:**పాఠశాలల్లో వసతుల పై ఎస్ హెచ్ వి ఆర్ రాష్ట్ర బృందం మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు జడ్పీహెచ్ఎస్ తో పాటు,కాచికల్ ప్రాథమికోన్నత పాఠశాలను మంగళవారం సందర్శించి పరిశీలిం చింది. ఈ సందర్భంగా రాష్ట్ర పరిశీలకులు నాగరాజు మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయా పాఠశాలల్లో శానిటేషన్,టాయిలెట్స్ త్రాగునీటి సౌకర్యం,డస్ట్ బిన్స్ లను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఏ.రాందాస్, సర్వశిక్ష అభియాన్ జిల్లా ప్లానింగ్ కో-ఆర్డినేటర్ పరిమల పూర్ణచందర్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎం.రవి, కనుకయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



### ఓడిన అభ్యర్థి ఇంటిని

# ట్రాక్టర్‌తో ఢీ

## కొట్టిన సర్పంచి సోదరుడు

**టి మీడియా, డిసెంబర్ 16 , ఎల్లారెడ్డి :** రాష్ట్రవ్యాప్తంగా రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిశాయి. ప్రత్యర్థులు నువ్వా-నేనా అన్నట్లు తుదిదాకా తలపడ్డారు. గెలిచిన అభ్యర్థులు సంబురాలు చేసుకోగా, ఓడిన అభ్యర్థులు నిరాశలో ఉన్నారు. కొందరు గెలిచిన అభ్యర్థులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. తనకు ప్రత్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థి, అనుచరులపై దాడులకు దిగుతున్నారు. తాజాగా కామారెడ్డి జిల్లాలో ఇలాంటి ఘటనే జరిగింది. సర్పంచిగా పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థి ఇంటిని, గెలిచిన అభ్యర్థి సోదరుడు ట్రాక్టరుతో ఢీకొట్టడం కలకలం రేపింది. ఈ ఘటనలో ఆరుగురికి తీవ్ర గాయాలు కాగా, ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం,కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం సోమార్?పేటలో రెండో విడతలో బీఆర్?ఎస్? బలపరిచిన అభ్యర్థి బిట్ల బాలరాజు ఎన్నికల్లో ఓడిపోయారు. దీంతో ఆయనను పరామర్శించడానికి సోమవారం పలువురు గ్రామస్థులు ఓడిపోయిన అభ్యర్థి ఇంటికి వెళ్లారు. వారంతా ఇంటి ముందు కూర్చుని మాట్లాడుతున్నారు. ఈ క్రమంలో ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్? పార్టీ బలపరిచిన అభ్యర్థి కుర్మ పాపయ్య సోదరుడు కుర్మ చిరంజీవి ట్రాక్టర్?తో వారిపైకి దూసుకొచ్చాడు. ఒక్కసారిగా ఇంటి గోడను ఢీకొట్టాడు.ఈ దాడిలో స్థానిక మహిళలు గండి భారతి, బండ మీది బాలమణి ట్రాక్టర్? టైర్ల కింద పడి ఇరుక్కుపోయారు. శారద, పద్మ, సత్తవ్వ, ఐదేళ్ల చిన్నారికి తీవ్ర గాయాలు అయ్యాయి. ట్రాక్టర్ కింద పడిన భారతి, బాలమణి పరిస్థితి విషమంగా మారింది. వారిని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్? తరలించగా, మిగతా వారిని ఎల్లారెడ్డిలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.



**అంతు చూస్తామని ముందే హెచ్చరిక**

వ్యవసాయ పనులకు వెళ్తుండగా ట్రాక్టరు అదుపుతప్పి వారిపైకి దూసుకెళ్లిందని గెలిచిన సర్పంచి అభ్యర్థి పాపయ్య చెబుతున్నారు. కక్షపూరితంగానే దాడి చేశారని, ఎన్నికల అనంతరం అంతు చూస్తామంటూ ముందే హెచ్చరించారని ఓడిపోయిన అభ్యర్థి బాలరాజు అనుచరులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో బీఆర్?ఎస్? మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్?, కార్యకర్తలు ఎల్లారెడ్డి-నిజాంసాగర్? రహదారిపై బైఠాయించి ఆందోళనకు దిగారు.డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ రాజారెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో వారు ఆందోళనను విరమించారు. బాలరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. బాధ్యులను చట్టపరంగా శిక్షిస్తామని పేర్కొంటూ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్?మోహన్?రావు ఓ వీడియోను విడుదల చేశారు.

# లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ స్కామ్

**- భారీగా డిపాజిట్లు రాగానే సొమ్ముతో పరార్**

**టి మీడియా, డిసెంబర్ 16, విస్సన్నపేట :** లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ (ఎల్‌బీఎఫ్) కుంభకోణంలో నిర్వాహకులు దుర్గాప్రసాద్, శివాని దంపతులు సొంత మనుషులతోనే సంస్థను పెట్టేసి వ్యవహారం నడిపించారు. కీలక బాధ్యతలను వీరే నిర్వహించారు. శివాని తండ్రి గవిందరావు,దుర్గాప్రసాద్‌సోదరుడుసీతారామాంజనేయులు ఇందులో కీలక పాత్రను పోషించారు.డిపాజిట్ల సేకరణ నుంచి ముఖ్యాంశాల వరకు వీరే దగ్గరుండి చూశారు. ప్రాంతీయ హెడ్లు, అదే విధంగా జిల్లా బ్రాంచి మేనేజర్లుగా తమ సొంత వ్యక్తులనే నియమించుకున్నట్లు తెలిసింది. ప్రధాన నిందితురాలు శివాని కోసం పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. విస్సన్నపేట ఠాణాలో నమోదైనటువంటి కేసులో ఏ1గా శివానీని, మరికొందరి పేర్లను చేర్చారు. ఆమె దొరికితే దర్యాప్తులో మిగిలిన వారి పాత్ర ఆధారంగా పేర్లను చేర్చనున్నారు.




**అనుమానిత రిజిస్ట్రేషన్లపైనా దృష్టి**

ఈ ఏడాది మార్చిలో నిర్వాహకులు ఎల్‌బీఎఫ్ పేరుతో ట్రస్టు పెట్టి రిజిస్ట్రేషన్ చేయించారు. ఇందులో దుర్గాప్రసాద్, శివాని, సభ్యులుగా నగేశ్, వీరాస్వామి, సీతారామాంజనేయులును చేర్చారు. ఈ ట్రస్టు వ్యవహారంపై కూపీ లాగుతున్నారు. శివాని తన పేరి మీద ఉన్న ఆస్తులను ఎవరికి రిజిస్టర్ చేయించిందో ఇంకా తేలాల్సి ఉంది. ఓ స్థలాన్ని తన అక్క కుమారుడు వంగల శివకిషోర్‌కు విక్రయించినట్లు వెలుగు చూసింది. ఇలా ఇంకెన్ని ఆస్తులను కుటుంబ సభ్యులు, బంధువుల పేరిట బదలాయించారో తేలాలి. కుటుంబీకుల పేరిట భారీగా బ్యాంకు ఖాతాలు ఉన్నాయి. ఇన్ని ఖాతాలు ఎందుకు తెరిచారనే అనుమానాలు వస్తున్నాయి.

**అసలెవరీ మోహన్‌రెడ్డి**

ఐదు నెలల కిందట సొమ్ము చెల్లించమని డిపాజిటర్లు నిర్వాహకుల వద్దకు వెళ్తే కంపెనీ నష్టాల్లో ఉందని, చాలా ఆస్తులు తనఖాలో ఉన్నాయన్నారు. మోహన్‌రెడ్డి వద్ద తనఖా పెట్టామని దుర్గాప్రసాద్, శివాని వెల్లడించారు. దస్తావేజులనూ చూపించినట్లు తెలిసింది. కానీ బాధితుల ఆ ఆస్తుల ఈసీ కాపీలను పరిశీలించగా నిర్వాహకుల పేరునే ఉన్నట్లు తేలిందని సమాచారం. అసలు మోహన్‌రెడ్డి ఎవరు? అతని పేరున తనఖా ఎందుకు పెట్టారో ప్రస్తుతం తేలాల్సి ఉంది.

**శివాని డైరీలో నలుగురు కానిస్టేబుళ్ల పేర్లు**

శివాని డైరీలో నలుగురు కానిస్టేబుళ్ల పేర్లు ఉన్నట్లు సమాచారం. వీరు రెడ్డిగూడెం లేదా విస్సన్నపేట స్టేషన్‌లో పనిచేసే వారా లేదా అనేది ఇంకా తేలలేదు. నిందితురాలు అజ్ఞాతంలోకి వెళ్లక ముందు కానిస్టేబుళ్లు ఆమెను కలిశారు. తన భర్త టర్మ్ పాలసీ డబ్బులు రావాలనీ, అవి వస్తే సెటిల్ చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిసింది. మచిలీపట్నం నుంచి దుర్గాప్రసాద్ బంధువులు రెడ్డిగూడెం స్టేషన్‌కు వచ్చి శివాని కనిపించడం లేదని కేసు నమోదు చేయమని పోలీసులను కోరారు. దీనిపై పోలీసులు శివానీ తండ్రి గోవిందరావును పిలిచి మాట్లాడారు. తన కుమార్తెను, పిల్లలను విస్సన్నపేట బస్సు ఎక్కించానని, అంతకు మించి తనకు తెలీదని బుకాయించాడు. మిస్సింగ్ కేసు కోసం ఫిర్యాదు ఇవ్వకుండా వెళ్లినట్లు తెలిసింది.

**అసలేం జరిగిందంటే**

విస్సన్నపేటలోని లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ పేరుతో సంస్థను ఏర్పాటు చేసి మూసివేసిన యజమానులపై స్థానిక ఎన్టీఆర్ కాలనీకి చెందిన బాధితుడు అట్టదేవర రాజేశ్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశాడు. ఎస్సై జి.రామకృష్ణ తెలిపిన వివరాల మేరకు ఫిర్యాదుదారు ఆ సంస్థ నిర్వాహకులైన దుర్గాప్రసాద్, శివాని దంపతులకు రాజేశ్ రూ.5,00,000లు పెట్టుబడి నిమిత్తం ఇచ్చారని దానికి సంబంధించి లాభాలు ఇవ్వకుండా ఉండటంతో రాజేశ్ పోలీసులను ఆశ్రయించారని తెలిపారు.సంస్థ నిర్వాహకుడు దుర్గాప్రసాద్ ఇప్పటికే మృతి చెందగా ఆయన భార్య శివాని అజ్ఞాతంలో ఉన్నారని తనతో పాటు మరికొంత మంది ఎల్‌బీఎఫ్ సంస్థలో పెట్టుబడి పెట్టి మోసపోయినట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారని చెప్పారు. రాజేష్ ఫిర్యాదు మేరకు చీటింగ్, డిపాజిటర్ యాక్టు కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు. సంస్థ బాధితులు ఎవరు ఉన్నా స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే పరిశీలిస్తామని అన్నారు.

## సర్పంచ్ ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**టీ మీడియా ,డిసెంబర్ 16, టేక్మాల్ ప్రతినిధి:**మెదక్ జిల్లాటేక్మాల్ మేజర్ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ గా ఎన్నికైన తిమ్మిగారి సుధాకర్ ను మరియు వారి విజయంలో కీలక పాత్ర పోషించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ నిమ్మ రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుబేదార్ మానికిషన్ ను కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది, అదే విధంగా మన గ్రామపంచాయతీ నుండి సర్పంచ్ ఉపసర్పంచ్ గెలుపొందిన మమతనవీన్, కిషన్ ను మండల నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు శివశంకర్, ఏఎంసి డైరెక్టర్ రాజేష్ గౌడ్, సంగమేశ్వర్, కిష్టయ్య, నరేందర్, యాదయ్య, ఆగమయ్య, నారాయణ, ఆనంతి తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల ప్రశాంతతకు భారీ ఏర్పాట్లు

**ఎస్సై ఉదయ్ కుమార్**

**టీ మీడియా,డిసెంబర్ 16,ఎండపల్లి:** ఎస్సై ఉదయ్ కుమార్ పర్యవేక్షణలో,వెల్గటూర్, ఎండపల్లి, ఉమ్మడి మండలాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఓటర్లు స్వేచ్ఛగా తమఓటుహక్కును వినియోగిం చుకునేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద సివిల్ పోలీసులు,సాయుధ బలగాలు, హోం గార్డులతో భారీ బందోబస్తుఏ ర్పాట్లు చేశామని. అత్యంతసమస్యాత్మకపోలింగ్ కేంద్రాలవద్దఅదనపు బలగాలను మోహరించామని ఈ కేంద్రాల వద్ద ప్రత్యేకంగా సీసీ కెమెరాలద్వారాపర్యవేక్షణజరుగుతుంది అని ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై తక్షణమే చర్యలు తీసుకునేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్స్ నిరంతరం పర్యవేక్షిస్తాయి అనిఓటర్లు ఎలాంటి భయం లేకుండా పోలింగ్‌లో పాల్గొనాలని, భద్రతా ఏర్పాట్లుపటిష్టంగా ఉన్నాయని.పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు,పోలింగ్ ముగిసే వరకు భద్రతాసిబ్బందిఅప్రమత్తంగాఉంటారని, శాంతిభద్రతలకువిఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.






## ఎన్నికల ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

**-అధికారులకు కీలక ఆదేశాలు**

**టీ మీడియా,డిసెంబర్ 16,ఎండపల్లి:**జగిత్యాల జిల్లాలో బుధవారం జరగనున్న మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మంగళవారంక్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలని,ప్రతి అంశాన్ని చెక్ లిస్ట్ ప్రకారం సరిచూసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఎండపల్లి మండల కేంద్రంలో లో ఏర్పాటు చేసిన ఎలక్షన్ మెటీరియల్ పంపిణీ కేంద్రాన్ని డిస్ట్రిబ్యూషన్ సెంటర్,రిసెప్షన్ సెంటర్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ అధికారులకు అందజేసిన మెటీరియల్ ను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల సామాగ్రి, బ్యాలెట్ పేపర్లు,పోలింగ్ బాక్సులను స్వయంగా తనిఖీ చేశారు.కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి అవసరమైన సామాగ్రిని వేరుచేసి,సిద్ధంగాఉంచాలి. బ్యాలెట్ పత్రాలనుజాగ్రత్తగా చెక్ చేసి, ప్యాక్ చేయాలి అని,ఓటింగ్ నిర్వహణ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకున్న తర్వాత, ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను పోలింగ్ సిబ్బంది మరోసారి నిర్ధారించుకోవాలి.సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి.వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కల్పించాలి.పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలువిద్యుత్సరఫరాఉండేలాచూడాలి.త్రాగునీరు,లైటింగ్,పార్కింగ్ప్రదేశాలవిషయంలోఎలాంటిలోపాలులేకుండాచూసుకోవాలి.లోపాలుకనిపిస్తేవెంటనేతెలియజేయాలనిఅధికారులనుఆదేశించారు.కలెక్టర్,వెంటజిల్లాస్థానికసంస్థలఅదనపుకలెక్టర్బి.రాజగౌడ్,డిపివోరఘువరన్,జిల్లానోడల్అధికారులుపి.నరేష్,మదన్మోహన్,రవికుమార్,జగిత్యాలఆర్డీవోమధుసూదన్,డీఎస్పీరఘుచందర్,సి ఐ రామ్ నరసింహ రెడ్డి, వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్,స్థానికఎమ్మార్వో ఎడ్ల అనిల్ కుమార్,రెవిన్యూఇన్స్పెక్టర్ అన్వేష్,ఎంపీడీవో కృపాకర్,ఎం.పి.ఓ.రామక్రిష్ణ తో పాటు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చీరల పంపిణీకి బీఆర్ఎస్ నేతల యత్నం

**అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు**



**టి మీడియా, డిసెంబర్ 16 , వనపర్తి:** ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు నానా రకాలుగా యత్నిస్తున్నారు. వనపర్తి జిల్లా పాన్ గల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ నేత రమేష్ రెడ్డి ఇంటి వద్ద బిఆర్ఎస్ నేతలు రమేష్ రెడ్డి, నరేష్ రెడ్డి, నవీన్ రెడ్డి లు ఓటర్లకు చీరలు పంపిణి చేస్తుండగా... కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారు.దీంతో బిఆర్ఎస్ నేత తిరుపతి రెడ్డి దౌర్జన్యానికి పాల్పడ్డారు.బిఆర్ఎస్ నేత రమేష్ రెడ్డి ఇంటి వద్ద దాదాపు 5వేల చీరలు ఉండటంతో కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.దీంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. పట్టపగలే ఓటర్లకు చీరలు పంచేందుకు బిఆర్ఎస్ నాయకులు బరితెగించడం అందరినీ విస్మయానికి గురిచేసింది

## స్మశాన వాటిక శుభ్రం చేయించినకమిషనర్

**-కృతజ్ఞతలతెలియజేసి ఎస్సీ కాలనీ**



**టి మీడియా, డిసెంబర్ 16 , మధిర :** ఎస్సీ కాలనీ కి చెందిన స్మశాన వాటిక పిచ్చి మొక్కలు కంపచెట్లతో అధ్వానంగా ఉండడాన్ని గమనించిన ఎస్సీ కాలనీ పెద్దలు శుభ్రం చేయించవలసిందిగా మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ కు వినతిని అందజేసిన సందర్భంలో వారు వెంటనే స్పందించి స్మశాన వాటికను శుభ్రం చేయించినందుకు ఎస్సీ కాలనీ పెద్దలు కమిషనర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. స్మశాన వాటికలో మరికొంచెం పని మిగిలి ఉండడంతో ఆ పనిని కూడా పూర్తి చేయించవలసిందిగా కమిషనర్ కు పెద్దలు విన్నవించగా సానుకూలంగా స్పందించిన కమిషనర్ పూర్తిగా శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఎంతోకాలంగా నిర్లక్ష్యానికి గురై అడిగిన వెంటనే స్మశాన వాటికను శుభ్రం చేయించిన మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ కు ఎస్సీ కాలనీ వాసులంతా కృతజ్ఞతలు తెలియజేస్తూ.. వర్షం వ్యక్తం చేశారు. మనసున్న మంచి మనిషిగా కమిషనర్ను ప్రజలు కొనియాడారు.

## మధ్య గేటు వద్ద ఆర్వోబికి గ్రీన్ సిగ్నల్

**- భూ సేకరణ కోసం వేచి చూస్తున్నాం**

**-ఎంపీ వద్దిరాజు వినతికి రైల్వే అధికారుల స్పందన**



**టి మీడియా, డిసెంబర్ 16 ,ఖమ్మం:** ఖమ్మం నగరంలో రెండు ప్రధాన వ్యాపార కూడళ్లు గాంధీ చౌక్, కమాన్ బజార్లను కలిపే మధ్యగేటు వద్ద రైల్ ఓవర్ బ్రిడ్జ్ (ఆర్వోబి) నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేసింది. అయితే అందుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేసి, తమ అప్పగిస్తే అక్కడ పనులు మొదలు పెడతామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాస్తవ స్పష్టం చేశారు.ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధుల కోరిక మేరకు మధ్య గేటు వద్ద బ్రిడ్జి నిర్మాణం కోరుతూ.. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రైల్వే జీఎం కు గత నెలలో ఓ వినతిపత్రం అందజేశారు. ఆ మేరకు రైల్వే జీఎం స్పందించి ఆయకు ప్రత్యుత్తరం రాశారు. ఖమ్మం – పందిళ్ళపల్లి మధ్యలో 104 లెవెల్ క్రాసింగ్ వద్ద ఆర్వోబీని పూర్తిగా కేంద్ర నిధులతో నిర్మించడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే ఆర్వోబినిర్మాణం భూ సేకరణ అంశంతో ముడిపడి ఉన్నందున, అందుకు సంబంధించిన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి తమకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు రైల్వే జీఎం తెలియజేశారు. ఈ అంశం ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో ఉందని, ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలు పెడతామని దక్షిణ మధ్య రైల్వే జీఎం శ్రీవాస్తవ తన లేఖలో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు స్పష్టం చేశారు.

## బంగాల్‌లో 58లక్షల ఓట్లు తొలగింపు

**ఎస్ ఐ ఆర్ ముసాయిదా జాబితాను విడుదల**



**టి మీడియా, డిసెంబర్ 16 , బంగాల్ :** వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న పశ్చిమ బంగాల్ ఎన్నికల సంఘం 58 లక్షల ఓట్లను తొలగించింది. ఈ మేరకు మంగళవారం ఎస్ ఐ ఆర్ ముసాయిదా జాబితాను విడుదల చేసింది. ఇందులో పేర్లు తొలగించిన ఓటర్ల జాబితాతో పాటు తొలగించడానికి కారణాలను కూడా పేర్కొంది. జాబితాను ప్రస్తుతం ఎన్నికల కమిషన్ పోర్టల్ %ఎవశీఎవర్ఎవఅస్తుఖశ్రీ.ఎఎ.స్త్రశీజ.ఱఅ% లింకులో అందుబాటులో ఉంచింది. పేర్లు తొలగింపు విషయంలో అభ్యంతరాలు దాఖలు చేయడానికి ఎన్నికల కమిషన్ అవకాశం ఇచ్చింది.

పేర్లు తొలగించిన ఓటర్లలో 24 లక్షల మంది మరణించారని, మరో 20 లక్షల మంది ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డారని, 12 లక్షల మంది సంబంధిత చిరునామాల్లో లేరని ఈసీ తెలిపింది. లక్షా 38 వేల మంది నకిలీ ఓటర్లు ఉన్నట్లు వెల్లడించింది. ఇతర కారణాలతో మరో 57 వేల మంది పేర్లను తొలగించినట్లు ఈసీ అధికారులు వెల్లడించారు.వచ్చే శాసనసభ ఎన్నికల దృష్ట్యా బంగాల్?లో సర్ పనులను నవంబరు 4న ప్రారంభించారు. ఈ ప్రక్రియలో బంగాల్ వ్యాప్తంగా 90వేలకు పైగా బూత్‌స్థాయి అధికారులు పాల్గొన్నారన్నారు. ఈ పనులకు మొదట నెల మాత్రమే గడువు విధించగా తర్వాత వారం రోజులు, మరోసారి 3 రోజులు గడువును పొడిగించారు. ఈ ప్రక్రియ ఆదివారంతో ముగిసింది. మంగళవారం ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసింది. మంగళవారం నుంచి జనవరి 17 వరకు వీటిలో మార్పులు, చేర్పులు, అభ్యంతరాలు తెలపడానికి ఓటర్లకు అవకాశం ఇచ్చింది. తుది ఓటర్ల జాబితాను 2026 ఫిబ్రవరిలో ప్రచురిస్తారు. 294 అసెంబ్లీ స్థానాలు ఉన్న బంగాల్?లో వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్నాయి.బంగాల్, తమిళనాడుతో సహా ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్, అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్, పుదుచ్చేరిలో ఇటీవల ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభమైంది. 321 జిల్లాలు, 1843 అసెంబ్లీ నియోజకవర్గాల్లో దాదాపు 51 కోట్ల మంది ఓటర్లను కవర్ చేయనున్నట్లు ఎన్నికల కమిషన్? తెలిపింది. ఈ ప్రక్రియ సజావుగా సాగేందుకు 5.3లక్షల మంది బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), 7.64లక్షల బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏలు), 10,448 ఈఆర్ఓ/ఏఈఆర్వోలు, 321 మంది డీఈవోలు నియమించింది. దేశంలో నకిలీ ఓటర్లను తొలగించి, అర్హులైన ఓటర్లను చేర్చుకోవడం కోసం ఎస్?ఐఆర్? చేపట్టింది. అర్హులైన ఓటర్లు, కొత్త ఓటర్లు ఫారమ్? 6ని పూరించి బ్లాక్? స్థాయి అధికారులకు (బిఎల్?ఓ)లకు సమర్పించాలని ఈసీ కోరుతోంది. ఇలా వీలుకాకపోతే, %జుజ×చీవ్% యాప్ లేదా ఆన్?లైన్? వెబ్?సైట్ ద్వారా ఫారమ్?ను నింపమని ఈసీ ప్రోత్సహిస్తోంది. అప్పుడే వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ప్రచురించే తుది ఓటర్ల జాబితాలో వారి పేర్లు ఉంటాయని స్పష్టం చేసింది.? వచ్చే ఏడాది ఫిబ్రవరి 7న తుది ఓటర్ల జాబితా ప్రచురణతో ఎస్ఐఆర్ రెండో దశ ముగియనుంది.దీనిని విపక్షాలు విమర్శిస్తూ ఉంటే, అధికార పక్షం ఎన్?డీఏ సమర్థిస్తోంది. ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ బంగాల్?లో నిరసనలు మొదలయ్యాయి. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలో కోల్‌కతాలో భారీ స్థాయిలో నిరసన ప్రదర్శన కొనసాగింది. వచ్చే ఏడాదిలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో దీన్ని ఓ రాజకీయ ఆయుధంగా ఉపయోగిస్తున్నారని దీదీ ఈ సందర్భంగా ఆరోపించారు. ఇదే సమయంలో రాష్ట్రంలో 16లక్షల ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసినట్లు అధికారులు వెల్లడించారు.

## లీకులపై కిషన్ రెడ్డి ఆగ్రహం



**టి మీడియా, డిసెంబర్ 16 , న్యూఢిల్లీ:** ప్రధాని మోదీ ఎంపీల సమావేశ లీకులపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మీటింగ్ లో జరిగిన విషయాలు బయటకు చెప్పొద్దని ప్రధాని చెప్పారని కిషన్ రెడ్డి వెల్లడించారు. ప్రధాని చెప్పినా.. మీటింగ్ లో విషయాలను బయటకు చెప్పారని ఆరోపించారు. బయటకు చెప్పినవారు ఎవరో చెబితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాని మీటింగ్ లో సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండాలని చెప్పారని, తెలంగాణలో పార్టీని మరింత బలోపేతం చేయాలని ప్రధాని కోరారని తెలిపారు. దక్షిణ భారత్ నుంచి ఇప్పటివరకు ఇద్దరు ఉపరాష్ట్రపతులు అయ్యారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. బీజేపీలో కార్యకర్త స్థాయి నుంచి అధ్యక్షుడి స్థాయి వరకు వెళ్లే అవకాశం ఉంటుందని వివరించారు

# కాంగ్రెస్ కార్యకర్తల పోరాటం అద్భుతమైనది

- **విజన్ డాక్యుమెంట్ తో మరిన్ని పెట్టుబడులు**
- **డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**





**టి మీడియా, డిసెంబర్ 16 ,మధిర :** రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇప్పటికే 85 శాతం స్థానాలు గెలుచుకుని కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందని,ఇందిరమ్మ ప్రజా పాలనలో చేపట్టిన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ప్రజలు పెద్ద ఎత్తున దీవించి కాంగ్రెస్ నేతలను పెద్ద ఎత్తున గెలిపిస్తున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మంగళవారం ఆయన మధిర నియోజకవర్గ కేంద్రంలో తాజాగా గెలిచిన సర్పంచుల అభినందన సభలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున స్థానాలు గెలుచుకొని విజయ దుందిబించి మోగించి చరిత్ర సృష్టించారని,పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా అత్యంత ప్రజాసామిక పద్ధతిలో జరుగుతున్నాయని డిప్యూటీ సీఎం తెలిపారు.ఫలితాలు హర్షించదగిన రీతిలో వెల్లడి అయ్యాయని డిప్యూటీ సీఎం అన్నారు.ఎవరు సర్పంచులుగా గెలిచిన ప్రభుత్వం తరఫున న్యాయం చేస్తాం నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు సమానంగా అభివృద్ధి చేస్తాం అని డిప్యూటీ సీఎం అన్నారు.ఈ విజయ దుందుభిలో కాంగ్రెస్ కార్యకర్తల కృషి పోరాటం అద్భుతమైనదని అన్నారు.మొదటి విడతలో చేపట్టిన నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇల్లు, ప్రతి ఇంటికి ఐదు లక్షలు ఖర్చు చేస్తున్న తీరు,రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వారి పక్షాన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 8,600 కోట్లు ఆర్టీసీకి చెల్లించిందని డిప్యూటీ సీఎం వివరించారు.రాష్ట్రంలో 1.15 లక్షల కుటుంబాలు ఉండగా అందులో 93 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని ఇందుకు గాను ప్రభుత్వం 13,500 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 85శాతం మంది 20 యూనిట్ల కింద ఉచిత విద్యుత్ కింద ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలకు ఇంటింటికి వెళ్లి చీరలు పంపిణీ చేస్తున్నామని వివరించారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నాం అన్నారు. రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామని తెలిపారు.దేశంలోనే అతి ఎక్కువ తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సాధించిందని అభివృద్ధి చెందిన గుజరాత్ లాంటి రాష్ట్రాలు కూడా తెలంగాణ లతో పోటీపడే పరిస్థితి లేదని డిప్యూటీ సీఎం అన్నారు.ఎక్కడ నదులకు ఆనకట్టలు కట్టాలి,ఏ ప్రాంతంలో రోడ్లు వేయాలి ఏ ప్రాంతంలో బుల్లెట్ ట్రైన్లు నడపాలి పరిశ్రమలు, విద్యాసంస్థలు, ఫార్మా, ఐటీ పార్కులు ఎక్కడ నెలకొల్పాలు అనేది విజన్ డాక్యుమెంట్ 2047లో వివరించామని డిప్యూటీ సీఎం తెలిపారు. 2017 కల్లా త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీని సాధించబోతున్నాం అందులో భాగంగా 1.39 లక్షల మెగావాట్ల విద్యుత్ అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం,ఎలా అందించబోతున్నామో ఈజన్ డాక్యుమెంట్లో వివరించామని డిప్యూటీ సీఎం తెలిపారు. విజన్ డాక్యుమెంట్ విడుదల చేసిన గంటల వ్యవధిలోనే 5.75 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తరలివచ్చాయి,భవిష్యత్తులో రాష్ట్రంలోకి పెద్ద ఎత్తున పెట్టుబడులు తరలి రానున్నాయని డిప్యూటీ సీఎం తెలిపారు.మధిర నియోజకవర్గంలో 131 సర్పంచ్ స్థానాలకు గాను 90 స్థానాలకు పైగా కాంగ్రెస్ అభ్యర్థులు గెలుచుకొని రికార్డు సృష్టించారని 1983 నుంచి చూస్తే ఈ స్థాయిలో కాంగ్రెస్ అభ్యర్థులు ఎన్నడు కూడా ఇంత పెద్ద మొత్తంలో సర్పంచ్ స్థానాలు గెల్చుకోలేదని,తాజా ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు అద్భుత విజయాలు సాధించారని డిప్యూటీ సీఎం తెలిపారు.ప్రతి సర్పంచ్ కూడా రాగద్వేషాలకు అతీతంగా పనిచేయాలని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం పనిచేస్తే నాయకుడు కాలేడు అని డిప్యూటీ సీఎం వివరించారు.ఈరోజు నుంచే సర్పంచుల బాధ్యత మొదలైంది కేవలం వ్యవసాయమే కాదు వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు విద్యా, వైద్య రంగాలపై సర్పంచులు దృష్టి సారించాలని నిత్యం సమీక్షించాలని తెలిపారు.పిల్లలు ఎంత బాగా చదువుకొని పైకి వస్తే వారు ఊరు గురించి అంత బాగా ఆలోచిస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు.సర్పంచులు పాఠశాలలను సందర్శించాలి అక్కడ బోధన ఎలా జరుగుతుంది వసతి సౌకర్యాలు ఎలా ఉన్నాయో సమీక్షించి ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దాలని తెలిపారు.విద్య, వైద్యం రంగాలపై సర్పంచులు ప్రత్యేకంగా దృష్టి సారించాలి ఈ రెండు అంశాలపై 24 గంటలు తాను అందుబాటులో ఉంటానని, ఎవరికి ఎలాంటి సమస్య వచ్చినా తనకు నేరుగా ఫోన్ చేయవచ్చు లేదా తన కార్యాలయ సిబ్బంది అందుబాటులో ఉంటారని డిప్యూటీ సీఎం తెలిపారు.అంతరాలు లేని సమ సమాజం సృష్టించడం, ప్రపంచంతో పోటీపడేలా రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవడమే ప్రజా ప్రభుత్వం ఎజెండా అని డిప్యూటీ సీఎం అన్నారు.

## మూసీ నది పునరుజ్జీవం ముహూర్తం ఫిక్స్

**-రుణం అందించేందుకుఏడీబీ అంగీకారం**



**టి మీడియా, డిసెంబర్ 16 , హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న మూసీ నది పునరుజ్జీవం తొలి దశ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. వచ్చే ఏడాది ఉగాది నుంచి పనులను స్టార్ట్ చేయాలనే ఆలోచనలో ప్రభుత్వ ఉన్నట్టు వర్గాలు వెల్లడిస్తున్నాయి. తెలుగు సంవత్సరాది రోజున పనులకు శంకుస్థాపన చేసి, మొదటి దశను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు అవసరమైన భూ సేకరణ, నిధుల సమీకరణ ప్రక్రియలు ఒకేసారి ముందుకు సాగుతున్నాయి.మూసీ పునరుజ్జీవానికి అవసరమైన కీలక నిధుల అంశంలో కూడా స్పష్టత వస్తోంది. ఈ ప్రాజెక్టుకు రుణం అందించేందుకు ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంకు (ఏడీబీ) అంగీకారం తెలిపినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. మిగతా ప్రక్రియలు పూర్తయిన వెంటనే పనులు ప్రారంభించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు అధిరారులు. మూసీ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అంతర్జాతీయంగా అమలులో ఉన్న నమూనాలను అధ్యయనం చేయడానికి రాష్ట్ర అధికారులను కొరియా, జపాన్ వంటి దేశాలకు పంపారు. భవిష్యత్ ప్రణాళికల్లో భాగంగా మూసీ పునరుజ్జీవాన్ని రాష్ట్ర అభివృద్ధి దృష్టికోణంలో కీలకంగా పరిగణిస్తున్నారు.

### తొలి దశలో ఇక్కడి నుంచే ప్రారంభం

హెచ్ఎండీఏ పరిధిలో మొత్తం 55 కిలోమీటర్ల మేర మూసీ అభివృద్ధి చేపట్టాలని నిర్ణయించగా, తొలి దశలో 9 కిలోమీటర్ల పరిధిలో పనులు చేపట్టనున్నారు. దీనికి సంబంధించిన డీపీఆర్‌ను ఈ నెలాఖరుకల్లా సిద్ధం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. డీపీఆర్ పూర్తయ్యాక ఆయా పనులకు అవసరమైన వ్యయ అంచనాలను అధికారులు రూపొందించి ప్రభుత్వానికి పంపనున్నారు. తొలి దశలో లంగర్‌హౌస్‌లోని బాపూఘాట్ ప్రాంతంలో ప్రత్యేక పనులు చేపట్టనున్నారు. మహాత్మా గాంధీకి సంబంధించిన భారీ విగ్రహం, ఆయన బోధనలను తెలియజేసే మ్యూజియం, వివిధ మతాల ప్రార్థనా మందిరాలు, మూసీ వెంట రవాణా సౌకర్యాలు కల్పించే రహదారి నిర్మాణం వంటి అంశాలు ఈ దశలో ఉన్నాయి. ఇవన్నీ డీపీఆర్‌లో చేర్చనున్నారు.

## వక్ఫ్ భూములపై దృష్టి పెట్టాం

**-మంత్రి అజారుద్దీన్**



**టి మీడియా, డిసెంబర్ 16 , హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణలో వక్ఫ్ భూములపై దృష్టి పెట్టామని తెలంగాణ మంత్రి మహ్మద్ అజారుద్దీన్ వ్యాఖ్యానించారు. ప్రత్యేకంగా ఉమ్మీద్ పోర్టల్ ఏర్పాటు చేస్తున్నామని.. ఇందుకోసం కొంత సమయం పడుతుందని పేర్కొన్నారు. ఉమ్మీద్ పోర్టల్‌లో గత 10 రోజులుగా టెక్నికల్ ఎర్రర్ ఏర్పడిందని చెప్పుకొచ్చారు మంత్రి అజారుద్దీన్.వక్ఫ్ భూముల ఎన్‌రోల్‌మెంట్‌కు కొంత సమయం పడుతుందని తెలిపారు. తప్పుడు పత్రాలతో భూములను అప్‌లోడ్ చేస్తే రిజెక్ట్ అవుతాయని వివరించారు. మంగళవారం సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. మొత్తం 63,180 ఎకరాల ఆస్తులు ఉన్నాయని తెలిపారు. వీటిలో 46 వేల ఎకరాల భూములు పోర్టల్‌లో నమోదు కాలేదని చెప్పుకొచ్చారు. 16,700 ఎకరాల భూములు పోర్టల్‌లో ఎక్కించారని వెల్లడించారు మంత్రి అజారుద్దీన్. పోర్టల్‌లో భూముల వివరాలు నమోదు చేయడానికి మరికొంత సమయం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశామని వివరించారు. గురుకులాల్లో ఫుడ్ పైయిజనింగ్ విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకులాల్లో ఫుడ్ ఫాయిజన్ ఘటన దురదృష్టకరమని చెప్పుకొచ్చారు. ఈ విషయంలో తమ ప్రభుత్వం విచారణకు అదేశించిందని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు మంత్రి అజారుద్దీన్.విద్యార్థులకు పెట్టె భోజనం 30 నిమిషాల ముందు అక్కడ అధికారులు, సిబ్బంది పర్యవేక్షించాలని ఆదేశించామని అన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. వక్ఫ్ భూముల అంశంపై చర్చించామని తెలిపారు. భూముల పరిరక్షణ కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పుకొచ్చారు మంత్రి అజారుద్దీన్.ఇప్పటికే ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు కేంద్ర ప్రభుత్వ పెద్దలకు లేఖలు రాశామని ప్రస్తావించారు. వక్ఫ్ భూముల రిజిస్ట్రేషన్ కోసం యాప్ సరిగ్గా పనిచేయడం లేదని అన్నారు. రాబోయే బడ్జెట్‌లో మైనార్టీల కోసం కొంత బడ్జెట్‌ను పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. మైనార్టీ గురుకుల పాఠశాలలపై తప్పుడు కథనాలు సరికాదని చెప్పుకొచ్చారు. గురుకులాల్లో కేవలం 40 పోస్టులు మాత్రమే ఖాళీలు ఉన్నాయని మంత్రి అజారుద్దీన్ పేర్కొన్నారు..

## బయటపడ్డ మావోయిస్టుల స్థావరం

**16 మంది అరెస్ట్**



**టి మీడియా, డిసెంబర్ 16 , ఆసిఫాబాద్:** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ (యూ) మండలంలో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు పట్టుబడ్డారు. సోమవారం రాత్రి సిర్పూర్ అడవుల్లో పోలీసులు కూంబింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో వారికి తారస పడిన 16 మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నారు. ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతంలో ఇటీవల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టులపై ప్రత్యేకంగా దృష్టి సారించడంతో మావోయిస్టులు వారి స్థావరాలను మారుస్తున్నారు.ఈ నేపథ్యంలో పోలీస్ నిఘా విభాగం సమాచారం అందిచండంతో ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్, స్పెషల్ పార్టీ పోలీసులు సిర్పూర్ (యూ) అడవుల్లో కూంబింగ్ నిర్వహించగా.. మావోయిస్టు స్థావరం కనిపెట్టారు. దీంతో చాకచక్యంగా వ్యవహరించి మావోయిస్టులను పట్టుకున్నారు. మొత్తం 16 మంది మావోయిస్టులను పట్టుకున్నట్లు ఏఎస్పీ చిత్తరంజన్ తెలిపారు. పట్టుబడ్డ వారిలో 9 మంది మహిళలు, 7 పురుషులు ఉన్నట్లు తెలిసింది. ఇందులో జిల్లా కమాండెంట్ సభ్యుల స్థాయి కేడర్‌లో నలుగురు ఉన్నట్లు సమాచారం. పట్టుపడ్డ వారిని సోమవారం రాత్రే డీజీపీ కార్యాలయానికి తరలించినట్లు తెలిసింది.

## హైవేపై 7 బస్సులు, 3 కార్లు ఢీ

**- 13మంది మృతి**



**టి మీడియా, డిసెంబర్ 16 , ఢిల్లీ బ్యూరో :** ఉత్తర్?ప్రదేశ్?లో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. మంగళవారం తెల్లవారుజామున మధురలోని దిల్లీ– ఆగ్రా ఎక్స్‌ప్రెస్ రహదారిపై ఏడు బస్సులు, మూడు కార్లు ఢీకొన్నాయి. భారీగా మంటలు చెలరేగాయి. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో మృతుల సంఖ్య 13కు చేరింది. మరో 35 మంది గాయపడ్డారు. మరోవైపు ఈ ఘటనపై స్పందించిన యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఎక్స్?గ్రేషియా ప్రకటించారు.పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, మధురలో బల్దేవ్ పోలీస్ స్టేషన్? ప్రాంతంలో మైలురాయి నంబర్ 127 సమీపంలో జరిగింది. మంగళవారం తెల్లవారుజామున నాలుగున్నర గంటలకు పొగమంచు కారణంగా ఏడు బస్సులు, మూడు కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ క్రమంలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగి కార్లు, బస్సులు దగ్ధమయ్యాయి. ప్రమాద సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది 11యంత్రాలతో మంటలను అదుపు చేశాయి. ఈ ప్రమాదంతో ఘటనాస్థలంలో భీతావహ పరిస్థితి నెలకొంది. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు 13మంది మరణించినట్లు అధికారులు పేర్కొన్నారు. క్షతగ్రాతులను ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారు చికిత్స పొందుతున్నారు.

### ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన సీఎం యోగి

ఈ రోడ్డు ప్రమాదంపై ఉత్తర్?ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు.

### పొగమంచు కారణంగానే ప్రమాదం : మధుర ఎస్?పీ

దట్టమైన పొగమంచు కారణంగా ఈ ప్రమాదం జరిగిందని మధుర ఎస్?పీ శ్లోక్ కుమార్ తెలిపారు. అయోధ్య నుంచి దిల్లీ వెళ్తున్న బస్సులు ఢీకొన్నాయని ఆ తర్వాతే మంటలు చెలరేగాయని తెలిపారు. సమాచారం అందిన వెంటనే అధికారులు, అగ్నిమాపక దళం ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చాయని తెలిపారు. వెంటనే 20 అంబులెన్స్‌లు కూడా ఘటనా స్థలానికి చేరుకున్నాయని చెప్పారు. ప్రస్తుతం సహాయక చర్యలు పూర్తయ్యాయని చెప్పారు. ఇప్పటివరకు నలుగురు మరణించారని, క్షతగాత్రుల్లో ఎవరికీ తీవ్ర గాయాలు కాలేదని తెలిపారు. కాలిపోయిన వాహనాలను సంఘటన స్థలం నుంచి తొలగించినట్లు చెప్పారు. సురక్షితంగా ఉన్న ప్రయాణికులను ప్రభుత్వ బస్సుల్లో ఇంటికి పంపించినట్లు జిల్లా మేజిస్ట్రేట్ చంద్రప్రకాశ్ సింగ్ తెలిపారు.బస్సులు ఢీకొనగానే పెద్ద శబ్దంతో మంటలు చెలరేగాయని ప్రత్యక్షలు చెబుతున్నారు. బస్సులో ఉన్న ప్రయాణికులు కేకలు వేస్తూ, ప్రాణాలను కాపాడుకోవడానికి ప్రజలు కిటికీల నుంచి దూకారని తెలిపారు

## దమ్ముంటే రాజీనామా చెయ్.. నేను పోటీచేస్తా

**కల్వకుంట్ల సంజయ్ సవాలు**



**టి మీడియా, డిసెంబర్ 16 , జగిత్యాల :** జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌పై కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ నిప్పులు చెరిగారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఓ యూజ్‌లెస్ ఫెలో.. అతనికి కామన్ సెన్స్ లేదని మండిపడ్డారు. అసలు ఏ పార్టీనో తెలియని వ్యక్తి.. మాపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. నీకు దమ్ముంటే రాజీనామా చెయ్.. నీ మీద నేను పోటీ చేస్తా అని సవాలు విసిరారు.రెండేళ్లలో జగిత్యాల సమస్యల గురించి ఒక్కరోజైనా అసెంబ్లీలో ప్రస్తావించావా అని సంజయ్‌కుమార్‌ను కల్వకుంట్ల సంజయ్ నిలదీశారు. జగిత్యాల గురించి మాట్లాడే హక్కు నీకెక్కడిదని ప్రశ్నించారు. కేసీఆర్ పెట్టిన భిక్ష నీ జగిత్యాల ఎమ్మెల్యే పదవి అని వ్యాఖ్యానించారు. జగిత్యాల జిల్లా స్వప్నాన్ని కేసీఆర్ నెరవేర్చారని.. కానీ నీకు అవకాశం ఇచ్చిన కేసీఆర్‌ను, జగిత్యాల ప్రజలను మోసం చేసి స్వలాభం కోసం అధికార పార్టీలో చేరావని మండిపడ్డారు.జగిత్యాల జిల్లా ప్రజలకు కీలకమైన మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు రెండేళ్లుగా నత్తనడకన నడుస్తుంటే ఏం చేస్తున్నావని సంజయ్‌కుమార్‌ను కల్వకుంట్ల సంజయ్ ప్రశ్నించారు. కోరుట్ల ప్రజలు జగిత్యాల ఆస్పత్రికి వస్తే ఎందుకొచ్చారని అంటున్నారని ఆయన మండిపడ్డారు. అసలు నీకు కామన్‌సెన్స్ ఉందా అని సంజయ్‌కుమార్‌పై ధ్వజమెత్తారు. మరి నీ నడుంనొప్పికి హైదరాబాద్ ఎందుకు వెళ్తున్నావని ప్రశ్నించారు. రేపు పొద్దున జగిత్యాల కలెక్టర్‌కు కోరుట్ల ప్రజలు ఎందుకొస్తున్నారని ప్రశ్నిస్తారా అని నిలదీశారు. జగిత్యాల జిల్లా హెడ్‌క్వార్టర్ కాబట్టి జిల్లాలోని ప్రజలందరూ వస్తారని ఆయన గుర్తుచేశారు. సంజయ్‌కుమార్ మాటలు చూస్తుంటే ఆయన రాజకీయ అభద్రతతను చాటుతున్నాయని ఎద్దేవా చేశారు.

## నేషనల్ హెరాల్డ్ కేసు..

ప్రైవేట్ కంపెనీ ఏజెఎల్? సంస్థకు చెందిన రూ.2000 విలువైన స్థలాలను కేవలం రూ.50 లక్షలకే దక్కించుకున్నట్లు అభియోగాలు మోపింది. వైఐఎల్?లో రాహుల్?కు 38శాతం, సోనియాకు 38శాతం షేర్లు ఉన్నాయి. ఏజేఎల్‌కు చెందిన 99 శాతం షేర్లను యంగ్ ఇండియన్ లిమిటెడ్‌కు బదిలీ చేశారు. ఈ లావాదేవీ మనీలాండరింగ్‌లో భాగమన్నది ఈడీ ప్రధాన ఆరోపణ.మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసిన ఈడీ 2021 నుంచి అధికారికంగా దర్యాప్తును ప్రారంభించింది. 2025 ఏప్రిల్ 9న మనీలాండరింగ్ నిరోధక చట్టంలోని సెక్షన్లు 3 మరియు 4 కింద చార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసులో సోనియా గాంధీని ఏ1గా, రాహుల్ గాంధీని ఏ2గా ఈడీ చేర్చింది. వారితో పాటు మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండెజ్, సుమన్ దూబే, శ్యామ్ పిట్రోడాలతోపాటు యంగ్ ఇండియన్ అనే ఒక ప్రైవేటు కంపెనీ కుట్రకు, మనీలాండరింగ్‌కు పాల్పడినట్టు ఈడీ ఆరోపిస్తోంది. కాగా మోతీలాల్ వోరా 2020లో, ఆస్కార్ ఫెర్నాండెజ్ 2021లో మృతిచెందారు



## జగిత్యాల జిల్లా ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యంపై పంచాయతీ సెక్రెటరీకి షోకాజ్ నోటీసులు

**టీ మీడియా,డిసెంబర్ 16,ఎండపల్లి:జగిత్యాల:**

జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యంవహించినందుకుగాను ఎండపెల్లి గ్రామ పంచాయతీ సెక్రెటరీ




ప్రభాకర్ కు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు.ఎన్నికల విధులకు హాజరైన సిబ్బందికి కల్పించిన వసతులు, భోజన ఏర్పాట్లలో సెక్రెటరీ ప్రభాకర్ తీవ్ర నిర్లక్ష్యం చూపడం నాణ్యత లేని భోజనం,వసతుల కొరత
ఎండపల్లి మండలంలో ఎన్నికలవిధులునిర్వహిస్తున్న సిబ్బంది,ముఖ్యంగా మహిళా ఉద్యోగులు, అధికారుల ఏర్పాట్లపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బందికి మధ్యాహ్నం వండిన భోజనాన్నే తిరిగి రాత్రికి కూడా ఏర్పాటు చేయడంతో వారు తీవ్ర అసహనం చెందారు. నాణ్యత లేని ఈ భోజనాన్ని తినకుండా చాలా మంది సిబ్బంది ఉపవాసం ఉన్నారు. ఎన్నికల విధులకు హాజరైన సిబ్బందికి రాత్రిపూట నిద్రించడానికి సరైన వసతులు కూడా కల్పించకపోవడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏర్పాట్ల పర్యవేక్షణ బాధ్యత వహించిన పంచాయతీ సెక్రెటరీ ప్రభాకర్‌ను ఈ సమస్యలపై ప్రశ్నించగా, ఆయన నిర్లక్ష్యంగా సమాధానం చెప్పినట్లు ఉద్యోగులు మండిపడ్డారు. ఈ విషయమై సిబ్బంది నుండిఫిర్యాదులురావడంతో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ తక్షణమే స్పందించి,విధుల్లో నిర్లక్ష్యం,అలసత్వం వహించినందుకుగాను సెక్రెటరీ ప్రభాకర్‌పై చర్యలకు ఆదేశిస్తూ షోకాజ్ నోటీసులు జారీ చేశారు.



## గనులను కేటాయించకుంటే ఆందోళనలు
### -వాసిరెడ్డి సీతారామయ్య

**టి మీడియా, డిసెంబర్ 16 , గోదావరిఖని** :సింగరేణిలో యాజమాన్యం గుర్తించిన బొగ్గు బ్లాక్‌లను సింగరేణికి ఇవ్వకుండా టెండర్ ప్రక్రియ ద్వారా ప్రైవేటు సంస్థలకు ఇస్తే బొగ్గు తవ్వకాలను అడ్డుకుంటామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య హెచ్చరించారు. మంగళవారం ఆయన గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాక్ లను సింగరేణి కి ఇవ్వకుండా టెండర్ ప్రక్రియ ద్వారా ఆదాని గ్రూప్, ఏ.ఎం.ఆర్, మెగా కృష్ణా రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన జెన్ కో సంస్థలు టెండర్ లో పాల్గొనేందుకు టెండర్ ఫారాలు కొనుగోలు చేశారని ఆయన ఆరోపించారు.సింగరేణి బొగ్గు బ్లాక్స్ ప్రైవేటు కు వెళితే సింగరేణి మనుగడ కుంటుపడుతుందని ఆయన ఆరోపించారు. కార్మికులు, అధికారుల భవిష్యత్తు అంధకారంలోకి వెళుతుందని ఆయన పేర్కొన్నారు. సింగరేణి కి చెందిన బొగ్గు గనులు దక్కాలంటే కోల్ బెల్ట్ ఎమ్మెల్యే లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పై ఒత్తిడి చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా సింగరేణిలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు సింగరేణి పరిరక్షణ సమితి పేరుతో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం అన్ని రాజకీయ పార్టీలు, యూనియన్ లు చేసిన పోరాటాల స్ఫూర్తితో సింగరేణిలో ఉద్యమాలు చేయడం వల్ల సింగరేణి మనుగడ కొనసాగుతుందన్నారు.ప్రభుత్వాల తీరు మారకుంటే సింగరేణి పరిరక్షణ సమితి పేరుతో అన్ని కార్మిక సంఘాలను, రాజకీయ పార్టీలను, కోల్ బెల్ట్ శాసనసభ్యుల తో కలిసి పోరాటాలు, ఉద్యమాలు చేస్తామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్, ఏఐటియుసి ఆర్జీ త్రీ బ్రాంచి కార్యదర్శి మందల రాంచంద్రారెడ్డి, నాయకులు సిర్ర మల్లికార్జున్, దాసరి శ్రీనివాస్, ఇజ్జగిరి రాజు, దాసరి అనిల్, ఆజీం పాషా, ఆకుల సురేష్, కీర్తి శేఖర్, దేవేందర్ రెడ్డి, బొల్లి శ్రీనివాస్, దోరగండ్ల మల్లయ్య, ఎర్రగొల్ల చేరాలు, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




## సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి

**టి మీడియా, డిసెంబర్ 16 , కల్లూరు**

కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలపై ఎన్నికల సందర్భంగా ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎస్సై హరిత తెలిపారు. మండల పరిధిలోని చెన్నూరు, చిన్న కొరుకొండి ,చంద్రు పట్ల, పెద్ద కోరుకొండి, తాళ్లూరు వెంకటాపురం గ్రామాలు సమస్యాత్మకంగా ఉన్నాయని, వీటిపై ప్రత్యేక దృష్టి సారించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశామని ఎస్ఐ పేర్కొన్నారు. ఎలాంటి అల్లర్లు తలెత్తకుండా ఉండేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆయా గ్రామాలలో రౌడీషీటర్లను బైండోవర్‌పై కల్లూరు మేజిస్ట్రేట్ వద్ద ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఓటర్లు గ్రామస్థాయిలో పంచాయతీ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేందుకు సహకరించాలని, అల్లర్లు సృష్టిస్తే క్రిమినల్ కేసులు తప్పవని ఎలాంటి వారినైనా వదిలేది లేదని హెచ్చరించారు.

**రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియాలో ప్రత్యర్థులపై రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హరిత హెచ్చరించారు. ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఏదైనా ఇతరులకు హాని కలిగించే పోస్టులు షేర్ చేసిన నేరంగా పరిగణించి, గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యులనుగా చేసి కేసులు నమోదు చేస్తామన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నాకు ఉన్న ఆస్తులు ఇవే

**- ఐదేళ్లలో ఏమైనా పెరిగితే**

**మొత్తం పంచాయతీకే**




**టి మీడియా, డిసెంబర్ 16 , పెబ్బేరు** : వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం కంచిరావుపల్లి సర్పంచి పదవికి పోటీ చేస్తున్న బాలగౌడ్ వినూత్న ప్రచారానికి దిగారు. ఐదేళ్లలో తన ఆస్తి పెరిగితే పంచాయతీకే ఇస్తానని భూసమేత చెన్నకేశవస్వామి సాక్షిగా ప్రమాణం చేశారు. ఈ మేరకు ఆయన ఎన్నికల ప్రచారం చివరి రోజు సోమవారం గ్రామంలో తన ఆస్తుల వివరాలు వెల్లడించారు. ఆ వివరాలను పూర్తిగా బాండ్ పేపర్‌పై రాసి హామీ ఇచ్చారు.నాకు కేవలం పది గుంటల భూమి, రెండు గదుల ఒక ఇల్లు, ద్విచక్ర వాహనం ఉన్నాయి. సర్పంచిగా గెలిపిస్తే గ్రామ ప్రజలకు నిత్యం అండగా ఉండి, గ్రామ సమస్యలు పరిష్కరిస్తా. ప్రస్తుతం నా ఆస్తి ఎంత ఉందో సర్పంచి పదవీకాలం ముగిశాక కూడా అంతే ఉంటుంది. ఒక వేళ పెరిగితే గ్రామ పంచాయతీకే మొత్తం అప్పగిస్తా" – బాలగౌడ్, సర్పంచి అభ్యర్థి

**పారిశుద్ధ్య కార్మికురాలిని వరించిన సర్పంచి పదవి**

వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం రేకంపల్లి గ్రామ సర్పంచిగా పారిశుద్ధ్య కార్మికురాలు కొలుగూరి సుజాత ఎన్నికయ్యారు. భర్త శ్రీను పంచాయతీలో పంపు ఆపరేటర్‌గా, సుజాత కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తూ ఉండేవారు. ఏడాది క్రితం శ్రీను పలు అనారోగ్య కారణాలతో మృతి చెందాడు. దీంతో అధికారులు సుజాతను గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికురాలిగా నియమించారు. సుజాత గ్రామంలో వీధులు, మురుగుకాల్వలను శుభ్రం చేయడం, చెత్తను తొలగించడం వంటి తదితర పనులు చేసేవారు. రేకంపల్లి సర్పంచి స్థానం ఎస్సీ మహిళకు రిజర్వ్ కావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమెను పోటీలో నిలిపారు. ఎన్నికలో సుజాతకు 528 ఓట్లు పడ్డాయి. ప్రత్యర్థికి 342 ఓట్లు వచ్చాయి. దీంతో సుజాత 186 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

**పుట్టింటిలోనే ఓటు, ఏకంగా సర్పంచులను చేసింది**

వివాహం చేసుకుని అత్తవారింటికి వెళ్లినా పుట్టింట్లో ఓటు హక్కు ఉండటం వారికి చాలా కలిసొచ్చింది. ఇలా ఓటుహక్కు ఉన్న ఇద్దరు మహిళలను గ్రామ ప్రథమ పౌరురాలి పదవి వరించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం గుమ్మడవల్లికి చెందిన పాయం శ్రీదేవికి పదేళ్ల కిందట గ్రామ సమీపంలోని వడ్డెరంగాపురానికి చెందిన పల్లపు అప్పారావుతో వివాహం జరిగింది. ప్రస్తుతం వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. పుట్టింటి నుంచి ఓటు మార్చుకోకపోవడంతో పాటు సర్పంచి స్థానం ఎస్టీ మహిళకు రిజర్వ్ అయ్యింది. తాజాగా జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో డిగ్రీ కోర్సు చదివిన శ్రీదేవిని కాంగ్రెస్ పార్టీ బలపర్చి పోటీలో నిలిపింది. ఈ ఎన్నికలో ప్రత్యర్థి కాక సుజాతపై 71 ఓట్ల మెజార్టీతో విజయం సాధించిన శ్రీదేవి సర్పంచిగా ఎన్నికయ్యారు.

**రెండు ఓట్ల మెజార్టీతో గెలుపు**

ఇదే విధంగా పాత రెడ్డిగూడెంలో సర్పంచిగా గెలుపొందిన ఉమ్మల వెంకటరమణ అనే మహిళ సైతం మూడేళ్ల క్రితం సమీప పంచాయతీ తిరుమలకుంటకు చెందిన దానేయులను వివాహం చేసుకున్నారు. ఈమె ఓటు స్వగ్రామంలో ఉండటంతోపాటు సర్పంచి రిజర్వేషన్? ఎస్టీ మహిళకు కేటాయించడంతో బరిలో నిలిచారు. కాంగ్రెస్ పార్టీ బలపర్చడంతో బీఆర్?ఎస్? మద్దతుదారు కృష్ణవేణిపై రెండు ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

**ఔరా ప్రత్యర్థికి సున్నా**

ఏ ఎన్నికల్లోనైనా పోలైన ఓట్లలో పోటీచేసిన అభ్యర్థులకు ఎన్నోకొన్ని పడటం సర్వ సాధారణంగా చూస్తుంటాం. కానీ ఇక్కడ మాత్రం దానికి భిన్నంగా ఓ వార్డులో ఓట్లన్నీ ఒకే అభ్యర్థికి గంపగుత్తగా పడటం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ప్రత్యర్థికి మాత్రం ఒక్క ఓటు కూడా రాలేదు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం సోమారపుకుంటతండా పంచాయతీ 6వ వార్డులో ఈ విచిత్రం ఘటన జరిగింది. తండాకు చెందిన తేజానాయక్ కాంగ్రెస్ పార్టీ మద్దతుతో 6వ వార్డు సభ్యునిగా బరిలో నిలిచారు. ఆయనకు పోటీగా మరో ప్రధాన పార్టీ మద్దతుదారు నిలబడ్డారు. వార్డులో మొత్తం 95 ఓట్లు ఉండగా ఒకటి నోటాకు రాగా 94 ఓట్లు గంపగుత్తగా తేజానాయక్‌కే పడ్డాయి. ప్రత్యర్థి ఓటు మరో వార్డులో ఉండడంతో తన ఓటు కూడా తనకు వేసుకోలేని పరిస్థితి ఏర్పడింది.

**మేడారం జాతరలో ఆళ్లగద్ద కళా వైభవం**

రోడ్లను విస్తరిస్తున్నారు. గ్రామంలోని రోడ్లను విస్తరించి సీసీ రోడ్లు నిర్మిస్తున్నారు. సైడు కాల్వల నిర్మాణం ఇప్పటికే పూర్తి చేశారు. జంపన్నవాగు మార్గంలో తారు రోడ్డు వేస్తున్నారు. వాగు ఒడ్డు సుందరీకరణ, గద్దెల ప్రాంగణ కొత్తగా క్యూలైన్లు, రేకులతో పైకప్పు ఏర్పాటు చేయనున్నారు. ఈ పనులకు దాదాపుగా రూ.100 కోట్ల వరకు వెచ్చిస్తున్నారు.

**ఆస్ట్రేలియాలో కాల్పులు**

తమ అధీనంలో ఉంచుకున్నారు. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత దేశంలో జరిగిన అతిపెద్ద యుద్ధమైన మరావి ముట్టడి కారణంగా సుమారు 3,50,000 మంది నివాసితులు నిరాశ్రయులయ్యారు. 1,100 మందికి పైగా మరణించారు. వీరిలో ఎక్కువ మంది మిలిటెంట్లు ఉన్నారు. ఫిలిప్పీన్స్ సాయుధ దళాలు నివేదికలను ధృవీకరిస్తుండగా, విదేశీ పౌరుల కదలికలు, సంభావ్య ఉగ్రవాద సంబంధాలకు సంబంధించిన విషయాలపై సంబంధిత ఏజెన్సీలతో సైన్యం సన్నిహితంగా సమన్వయం చేసుకుంటోందని దాని ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు.

## దావోస్‌కు రేవంత్, చంద్రబాబు

ఆర్థిక మంత్రి మహ్మద్ ఔరంగజేబ్, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ ఛైర్మన్ బిలావల్ భుట్టో జర్దారీ హాజరవుతారు.

**సదస్సు థీమ్, లక్ష్యాలు ఇవీ**

'ఎ స్పిరిట్ ఆఫ్ డైలాగ్' అనే థీమ్‌తో 2026 సంవత్సరం జనవరిలో ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) వార్షిక సదస్సును నిర్వహిస్తున్నారు. ఈ సదస్సు సందర్భంగా ప్రపంచ దేశాల ప్రతినిధులు తమ ఉమ్మడి సమస్యలు, సవాళ్లు, వ్యాపార–వాణిజ్య అవకాశాలపై చర్చిస్తారని డబ్ల్యూఈఎఫ్ వెల్లడించింది. అన్ని దేశాల్లో ప్రభుత్వ–ప్రైవేటు భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంపై ఫోకస్‌తో ఈ సదస్సు జరుగుతుందని తెలిపింది. ప్రజల సౌకర్యం కోసం పెట్టుబడులను పెంచడం, నూతన ఆవిష్కరణలను అందరికీ అందుబాటులోకి తేవడం, నూతన ఆవిష్కరణల ఫలాలు అందరికీ అందే స్థాయిలో వాటి ఉత్పత్తిని పెంచడం అనే విభాగాల్లో ప్రపంచ దేశాల మధ్య సహకారాన్ని పెంచుతామని డబ్ల్యూఈఎఫ్ పేర్కొంది.

# పాత పద్ధతులు కొనసాగించడం వల్లే

## భారీ స్థాయిలో క్యాడర్‌ను కోల్పోయాం

**-మావోయిస్టు పార్టీ పొలిట్ బ్యూరో సర్క్యులర్ - 2024**



**టి మీడియా, డిసెంబర్ 16 , హైదరాబాద్ బ్యూరో** : స్వీయ తప్పిదాలతో, పరిస్థితులకు తగ్గట్లుగా ఉద్యమాన్ని మలచడంలో విఫలమయ్యామని మావోయిస్టు పార్టీ అభిప్రాయపడింది. ఏళ్ల తరబడి వైఫల్యాల వల్లే ఎదురుదెబ్బలు తగులుతున్నాయని పేర్కొంది. రక్షణాత్మక విధానాలను అనుసరించాల్సిన సమయంలోనూ పాత పద్ధతులే కొనసాగించడం వల్ల భారీ స్థాయిలో క్యాడర్?ను కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన చెందింది. ఈ మేరకు 2024లో మావోయిస్టు పార్టీ పొలిట్?బ్యూరో రూపొందించి, క్యాడర్?కు పంపిణీ చేసినట్లు చెబుతున్న సర్క్యులర్? తాజాగా వెలుగులోకి వచ్చింది. గత నెలలో రాయ్?పుర్?(ఛత్తీస్?గఢ్?)లో నిర్వహించిన డీజీపీల సమావేశంలోనూ దీనిపై చర్చ జరిగినట్లు సమాచారం.

**సర్క్యులర్‌లో పేర్కొన్న వివరాలిలా**

ఎలాంటి అవకాశం సైతం ఇవ్వకుండా మావోయిస్టు ఉద్యమాన్ని రూపుమాపాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టాయి. వేల బలగాలను మోహరించాయి. మూడున్నరేళ్లలో (2024కి ముందు) 683 మంది మావోయిస్టులు మరణించారు. వారిలో 190 మంది మహిళలు ఉన్నారు. 2024 జనవరి–ఆగస్టు మధ్యలోనే 199 మందిని కోల్పోయాం. వీరిలో 170 మంది దండకారణ్యానికి చెందిన వారే ఉన్నారు. పీఎల్?జీఏ చేపట్టిన 669 చర్యల వల్ల 261 మంది పోలీసులు మరణించగా, 516 మంది గాయపడ్డారు. 25 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాం. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలోనూ పార్టీ పాత్ర పరిమితం అయింది. 40 ఏళ్లుగా దండకారణ్యంలో జరుగుతున్న వర్గ పోరాటం వల్ల స్థానికంగా ఉండే ప్రజలు లబ్ధి పొందారు. మావోయిస్టేతర కొత్త నాయకత్వం తయారయింది. ఆంధ్ర, తెలంగాణల్లోని ప్రజా సంఘాల తరఫున పోరాటం చేస్తున్న నాయకులు కూడా ఉద్యమాలు, ప్రచారాలు వంటి వాటికే పరిమితం అయ్యారు.కీలక నేతలు చనిపోవడం, లొంగిపోవడం వంటి వాటి వల్ల ఉత్తర–దక్షిణ, తూర్పు–మధ్య ప్రాంతాల నడుమ సమన్వయం లేకుండా పోయింది. తమ పోరాటం దళిత, గిరిజన ప్రజల హక్కుల కోసం మొదలుపెట్టినా, దీన్ని అందిపుచ్చుకోలేకపోయాం. ఎన్?ఆర్?సీ, సీఏఏ, రైతు చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో పాల్గొన్నప్పటికీ కొత్తవారిని పార్టీలోకి తేలేకపోయాం.పెత్తందారీ వర్గాలను ఛిన్నాభిన్నం చేసి, అధికారాన్ని చేజిక్కించుకునే ప్రక్రియ రహస్యంగా ఉండాలన్న ప్రాథమిక సిద్ధాంతం అమల్లోనూ విఫలం అయ్యాం. చాలా సమావేశాలు ఎలాంటి సన్నాహాలు లేకుండానే జరిగేవి. అతిగోప్యత పాటిస్తుండటం వల్ల అట్టడుగు వర్గాలను పోరాటం వైపు సన్నద్ధం చేయలేకపోతున్నామని మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ, కర్ణాటకతో పాటు ఈశాన్య ప్రాంతాల పార్టీ సభ్యులు భావించేవారు. అందుకే రహస్య జీవితానికి వారు సిద్ధపడలేదు.మావోయిస్టు ఉద్యమంలోనూ వ్యక్తిగత భావజాలం, అనైక్యత, స్వీయ ఉన్నతి, గ్రూపిజం వంటివి పెరిగిపోయాయి. కొందరైతే ఆర్థిక అవకతవకలకూ పాల్పడ్డారు. విద్యార్థులు, మేధావులు ఉద్యమంలో చేరకపోవడంతో అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, వనరులు అందనే లేదు.గెరిల్లా విధానాలకు సిద్ధమయ్యే వారి సంఖ్య గణనీయంగా తగ్గిపోతుంది. పార్టీ నాయకత్వం సరైన రాజకీయ పంథాను అనుసరించలేకపోయింది. లొంగుబాట్లు, అనైతికత, నమ్మకద్రోహం అనేవి పెరిగిపోయాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ బలగాల పోరాటాన్ని ఎదుర్కొనేందుకు సరైన వ్యూహం అనేది అనుసరించలేకపోయాం. మన గురించి సమాచారం అందించే ఇన్ఫార్మర్లను అడ్డుకోలేకపోయాం.
ప్రత్యర్థి బలంగా ఉన్నప్పుడు అజ్ఞాతంలోకి వెళ్లాలి. ఆగిపోయినప్పుడు కవ్వించాలి, అలసిపోయినప్పుడు దాడి చేయాలి అనే మూల సిద్ధాంతాన్ని ఆచరించడంలో విఫలమయ్యాం. సామర్థ్యానికి మించిన బాధ్యతలను క్యాడర్?పై మోపాల్సి వచ్చింది. దుబారా ఖర్చులు సైతం పెరిగిపోయాయి.

**ఎదురుదెబ్బల నుంచి బయటపడాలంటే ఏం చేయాలంటే**

ఎదురుదెబ్బల నుంచి బయటపడాలంటే అన్ని ప్రాంతాల్లోనూ చట్టబద్ధమైన ప్రజాస్వామిక పద్ధతుల్లో ఉద్యమాలను నిర్మించాలి. పరిస్థితులకు తగ్గట్లుగా కేంద్ర, రాష్ట్ర కమిటీల్లో పోరాట వ్యూహాలను మార్చుకోవాలి. మారుతున్న పరిస్థితులను సైతం అధ్యయనం చేయాలి. అన్ని రకాలుగా ఉద్యమంలో మార్పులు రావాలి. దుబారాను గణనీయంగా తగ్గించుకోవాలి. సిద్ధాంత రాహిత్యాన్ని నివారించాలి



## కేంద్రీయ, నవోదయ విద్యాలయాలను

అనుగుణంగా 9 కేంద్రీయ విద్యాలయాలు, 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఆయా కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు అవసరమైన స్థలం, ఇతర వసతులు కల్పించడానికి సిద్ధంగా ఉన్నట్టు వివరించారు. సానుకూలంగా స్పందించిన ధర్మేంద్ర ప్రధాన్ యంగ్ ఇండియా స్కూల్స్ ప్రాజెక్టు డీపీఆర్ పంపాలని రేవంత్‌కు చెప్పారు. డీపీఆర్?ను పరిశీలించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని ప్రధాన్ చెప్పినట్టు ఆయనతో భేటీ తర్వాత ముఖ్యమంత్రి వివరించారు.సీఎం దూరదృష్టిని అభినందిచిన సోనియా గాంధీ : కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీని రేవంత్ రెడ్డి కలిశారు. పార్లమెంటుకు వచ్చే ముందు సోనియాతో భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌ను సోనియాకు అందించిన సీఎం రెండేళ్లుగా అమలవుతున్న పథకాలు, పనులను వివరించారు. సీఎం దూరదృష్టిని సోనియా అభినందించారని సీఎంవో తెలిపింది.

# పెరిగిన మిరప ధర
# క్వింటాలు రూ.70 వేలకు పైనే

**టి మీడియా, డిసెంబర్ 16 , అమరావతి** : రెండేళ్లుగా చతికిలపడిన మిర్చి ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. క్వింటాలు రూ.71 వేలు పలకడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ధరలు అన్ని మిర్చిలకు మాత్రం కాదండోయ్. కేవలం డబ్బి బ్యాడిగ రకం మిర్చి గరిష్టం ధర పలుకుతోంది. గత రెండు ఏళ్లుగా రైతులు నష్టాలనే చవిచూస్తున్నారు. తాజాగా ధరలు అధికంగా ఉండడంతో రైతన్నల ఆశలు చిగురిస్తున్నాయి.



**బ్యాడిగ రకాల్లో నాణ్యతను బట్టి**

గత ఏడాది మిర్చి ధరలు అమాంతం పడిపోయాయి. ప్రస్తుతం పైపైకి ఎగబాకుతున్నాయి. కర్ణాటకలోని బ్యాడిగ అంతర్జాతీయ మార్కెట్‌లో డబ్బి బ్యాడిగ రకం మిర్చి గరిష్ఠ ధర పలుకుతోంది. ఏకంగా క్వింటాలు ధర రూ.71,199 అమ్ముడుపోయింది. బ్యాడిగ కడ్డీ రకం ఏమో రూ.54 వేలు పలికింది. బ్యాడిగ రకాల్లో నాణ్యతను బట్టి సగటున రూ.55 వేల నుంచి రూ.65 వేలకు వరకు ధర పలుకుతుండటంతో రైతులు లాభాలు చూస్తున్నారు.

**రెండేళ్లుగా ధరలు నేలచూపులు చూడటంతో**

విత్తన రకాలైన తేజ, 5531, 2043, 273 ధరలు గత ఏడాది క్వింటాలు రూ.11 వేల లోపు ఉండేది. ఈసారి రూ.16 వేల నుంచి రూ.22 వేల వరకు అధిక ధర పలుకుతున్నాయి. నాణ్యతను బట్టి ఒక్కో రకం రూ.7 వేల నుంచి రూ.8 వేల వరకు పెరిగింది. జూన్‌లో పంట సాగు చేసిన రైతులకు ఈనెల మొదటి వారంలో మొదటి కోత చేతికొచ్చింది. మార్కెట్‌లో డిమాండ్ ఉండటంతో రైతులు తీసుకు వచ్చిన పంటను వ్యాపారులు వెంటనే కొనుగోలు చేస్తున్నారు.రెండు ఏళ్లుగా మిర్చి ధరలు నేలచూపులు చూడడంతో రైతులు నష్టపోయారు. దీంతో ఈ సంవత్సరం చాలామంది సాగు చేసేందుకు ముందుకు రాలేదు. గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలతో పాటు పాకిస్థాన్, బంగ్లాదేశ్ దేశాల్లో ప్రకృతి వైపరీత్యాల కారణంగా మిరప పంట దిగుబడి తగ్గింది. కర్ణాటకలోను కూడా ఆశించిన స్థాయిలో సాగవ్వలేదు. ఫలితంగా మిరపకు ఈ సంవత్సరం అనూహ్యంగా డిమాండ్ ఏర్పడిందని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి.

**గతంలో వివిధ దేశాలకు మిరప ఎగుమతులు**

గత ఆర్థిక సంవత్సరంలో స్పైసెస్ బోర్డు గణాంకాల ప్రకారం యూకేకి 6,325 టన్నుల మిరపను ఎగుమతి చేశారు. క్వింటా 32,734 రూపాయల లెక్కన ధర పలికింది. ఆస్ట్రేలియాకి 2,265 టన్నుల మిరపను క్వింటా రూ.32,344కి, కెనడాకి 2,857 టన్నుల మిరపను క్వింటా రూ.31,784కి, అమెరికాకి 39,466 టన్నుల మిరపను క్వింటా రూ.28,467కి, థాయ్?లాండ్?కి 55,103 టన్నుల మిరపను క్వింటా రూ.18,951కి, మలేసియాకి 22,539 టన్నుల మిరపను క్వింటా రూ.18,297కి, ఇండోనేసియాకి 38,834 టన్నుల మిరపను క్వింటా రూ.16,816కి, చైనాకి 2,36,831 టన్నుల మిరపను క్వింటా రూ.16,288కి, శ్రీలంకకి 42,974 టన్నుల మిరపను క్వింటా రూ.14,415కి, ఘనాకి 9,289 టన్నుల మిరపను క్వింటా రూ.13,301కి, నేపాల్?కి? 12,260 టన్నుల మిరపను క్వింటా రూ.11,169కి, బంగ్లాదేశ్?కి 1,16,711 టన్నుల మిరపను క్వింటా రూ.9,654కి, యూఏఈకి 61,461 టన్నుల మిరపను క్వింటా రూ.9,943కి ఎగుమతి చేశారు.

## మేడారం జాతరలో

చేపడుతున్న క్రమంలో పెద్దమొత్తంలో నిధులు వెచ్చిస్తోంది. రూ.251 కోట్లను ఇందుకోసం కేటాయించింది. రూ.150 కోట్లతో జాతర ఏర్పాట్లు, రూ.101 కోట్లతో సమ్మక్క– సారలమ్మ గద్దెల విస్తరణ పనులు చేపడుతున్నారు. జాతరకు నెల రోజుల ముందు నుంచే భక్తుల రాక మొదలయ్యే అవకాశం ఉండటంతో డిసెంబరు 31 నాటికి పూర్తి చేయాలని ఆయా శాఖలను నిర్దేశించింది. ఈ నేపథ్యంలో పర్యవేక్షణాధికారులు పనులను పరుగులు పెట్టిస్తున్నారు.

**ఎన్నికల ప్రభావం**

శాశ్వత పనులను కొంత ఆలస్యంగానే ప్రారంభించారు. భారీ యంత్రాలు, ఇంజినీర్ల పర్యవేక్షణలో నిరంతరాయంగా పనులు చేపడుతున్నారు. గడువు కల్లా పూర్తి చేస్తామంటూ అధికారులు చెబుతున్నప్పటికీ ఇంకా చాలా పనులు చేయాల్సినవి ఉన్నాయి. పంచాయతీ ఎన్నికల ప్రభావం కొంత మేర పడినట్లుగా ఓ అధికారి చెప్పారు. గడువుకు కాస్త అటుఇటుగా పనులు పూర్తి చేస్తామని ఆ అధికారి చెప్పుకొచ్చారు. మేడారానికి చేరుకొనే మార్గాలకు సమీపంలోని మూడుదిక్కుల

## గ్రామాల అభివృద్ధి బాధ్యత సర్పంచ్‌లదే

• సర్పంచుల ఆత్మీయ సమ్మేళనంలో

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**టి మీడియా, డిసెంబర్ 16 , చింతకాని**

గ్రామాల అభివృద్ధి బాధ్యత సర్పంచ్‌లదేనని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మండల పరిధిలోని నాగులవంచ వివిసి ఫంక్షన్ హాల్‌లో చింతకాని, ముదిగొండ మండలాల నూతనంగా గెలుపొందిన గ్రామపంచాయతీ సభ్యులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సర్పంచుల వెన్నంటే ఉంటానని గ్రామాల అభివృద్ధి ప్రణాళికలో వారితో కలిసి భాగస్వామ్యం అవుతారని పేర్కొన్నారు. సర్పంచులు గ్రామీణ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతి సర్పంచ్ రాగద్వేషాలకు అతీతంగా ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలని అన్నారు. మధిర నియోజకవర్గ అభివృద్ధికి తనదైన ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు భట్టి విక్రమార్క గుర్తు చేశారు. వ్యవసాయ, ఆర్థిక వ్యవస్థతో పాటు విద్య, వైద్య, రంగాల అభివృద్ధిపై సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని తెలిపారు. ప్రతి పాఠశాలను ఆదర్శ విద్యాలయంగా తీర్చిదిద్దే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ప్రతి సర్పంచ్ గ్రామ ప్రజలతో ఏకీభవంగా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ, నాయకులు కొండబాల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు మడుపల్లి భాస్కర్, కాంగ్రెస్ నాయకులు కొప్పుల గోవిందరావు, నరసింహపురం సర్పంచ్ లోయ ఉపేందర్, చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్, నూతన సర్పంచులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపాల్టీని తనిఖీ చేసిన డిప్యూటీ సీఎం

**మధిర :** డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంగళవారం మధిర మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మున్సిపల్ కమిషనర్, కార్యాలయ సిబ్బందితో పలు అంశాలు చర్చించారు. మున్సిపల్ కార్యాలయం మొత్తం కలియ తిరిగారు. ప్రభుత్వ సిబ్బంది, కాంట్రాక్టు సిబ్బంది ఎంతమంది ఉన్నారని, వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాంట్రాక్టు సిబ్బందికి వేతనాలు ఎక్కడినుంచి చెల్లింపులు జరుగుతున్నాయి.